జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ శనివారం 24 జనవరి 2026 సంపుటి : 01 సంచిక : 23 పేజీలు : 12 వెల : 4/-
PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 2027 గోదావరి పుష్కరాలు ఇప్పటినుంచే సిద్ధం కావాలి



- 6 జిల్లాల్లో 12 రోజులు.. జూన్ 6 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు
- 2027 గోదావరి పుష్కరాలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- దాదాపు 10 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వ అంచనా
- పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- కొత్తగా 139 ఘాట్లు నిర్మించాలని ప్రణాళిక రూపకల్పన
- ఆరు జిల్లాల్లో ఘనంగా పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు



## డీఎంకే పార్టీకి కౌంట్‌డౌన్ మొదలైంది

- తమిళనాడు ప్రజలు ఈ పార్టీని వేరులతో సహా పెకిలించి మార్పు కోసం ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు
- డీఎంకే ప్రభుత్వం కేవలం ఒకే కుటుంబం కోసం పనిచేస్తోంది
- 2014 కంటే ముందు కేంద్రంలో కాంగ్రెస్, డీఎంకే అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన నిధుల కంటే, తమ ప్రభుత్వం తమిళనాడుకు మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించింది
- ఎన్డీయేకు వేసే ప్రతి ఓటు తమిళనాడును మాదకద్రవ్యాల ముప్పు నుంచి విముక్తి చేస్తుంది
- ప్రధాని మోదీ

## సీమ జిల్లాలకు నీటి తరలింపు..
# సరికొత్త రికార్డు



- ప్రాజెక్ట్ డిజైన్ కెపాసిటీకి మించి తొలిసారి నీటి విడుదల
- హంద్రీనీవా ప్రాజెక్టు నుంచి 190 రోజుల్లోనే 40.109 టీఎంసీల నీరు కాల్వలకు మళ్లింపు
- నీటి మళ్లింపునకు కృషి చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రులు

అమరావతి

రాయలసీమ జిల్లాలకు నీటి తరలింపు విషయంలో హంద్రీ నీవా ప్రాజెక్టు ఈ సారి సరికొత్త రికార్డు సృష్టించింది. నీటి మళ్లింపునకు కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం సీఎం చంద్రబాబును - మిగతా3లో

## ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం: ఇరాన్



- తన వల్లే ఇరాన్‌లో 800 మందికి పైగా ఉరిశిక్షలు ఆగిపోయాయన్న ట్రంప్
- తాము మరణ శిక్షల నిర్ణయమే తీసుకోలేదన్న మొవాహెది
- తప్పుదారి పట్టించే ప్రచారం చేయవద్దని మీడియాకు విన్నపం

## 'మోదీ చరిత్రను వక్రీకరిస్తున్నారు



- గాంధీని మర్చిపోయేలా చేస్తున్నారు'
- నేతాజీ జయంతి వేళ కాంగ్రెస్ విమర్శలు
- ప్రధాని మోదీపై జైరాం రమేశ్ కీలక వ్యాఖ్యలు
- ఆయనో 'డిస్టోరియన్', చరిత్రను తనకు నచ్చినట్లు మార్చేస్తున్నారంటూ ఆరోపణలు

## డబ్ల్యూహెచ్‌ఓకు బకాయిపడిన అమెరికా



- ప్రపంచ ఆరోగ్య సంస్థ విషయంలో అమెరికా కీలక నిర్ణయం
- డబ్ల్యూహెచ్ఓ నుంచి వైదొలుగుతున్నట్లు తెలిపిన అమెరికా
- నిధులు నిలిపివేస్తున్నట్లు అమెరికా వెల్లడి
- సంస్థకు 260 మిలియన్ డాలర్లు బకాయి పడిన అమెరికా

## కూటమి ప్రభుత్వాన్ని కూల్చడం
# ఎవరి తరం కాదు



- ప్రజల తీర్పును గౌరవించి జగన్ రెడ్డి అసెంబ్లీకి రావాలి
- పారిశ్రామిక అభివృద్ధి వికేంద్రీకరణ ఛాంపియన్ నారా లోకేష్
- ప్రపంచ దిగ్గజ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించారు
- మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

అమరావతి

మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు కేవలం ఆనందోత్సవాల కోసం మాత్రమే నిర్వహిస్తున్నవి కావని, ఆయన నాయకత్వంపై రాష్ట్ర ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉంచుకున్న అచంచలమైన నమ్మకానికి ఇవి స్పష్టమైన నిదర్శనమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నారా లోకేష్ బాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీని ఆధునిక దిశలో ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం, స్పష్టమైన విజన్, అహర్నిశలు - మిగతా3లో




## గణతంత్ర వేడుకల్లో 'ఆపరేషన్ సిందూర్' శకటం

- ఏఐ కళ్లజోళ్లతో సెక్యూరిటీ- క్షణాల్లో నేరగాళ్లను కనిపెట్టొచ్చు!
- భద్రత దృష్ట్యా ఈ సారి గణతంత్ర వేడుకల్లో అత్యాధునిక టెక్నాలజీ వినియోగించనున్న పోలీసులు
- దీనివల్ల భౌతిక తనిఖీలు లేకుండానే, క్షణాల్లో నేరస్థులను గుర్తించి అదుపులోకి తీసుకునే అవకాశం
- గగనతల రక్షణకు ఉద్దేశించిన ఎల్-70 గన్స్, ఆకాశ్ వ్యవస్థను ఏర్పాటు చేశాం

## థాంక్యూ పవనన్నా... నీ మాటలే నాకు బలం

- నేడు నారా లోకేశ్ పుట్టినరోజు
- శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- విద్యా, ఐటీ రంగాల్లో లోకేశ్ చేస్తున్న కృషిని కొనియాడిన పవన్
- "పవన్ అన్న" అంటూ ఆప్యాయంగా కృతజ్ఞతలు తెలియజేసిన లోకేశ్



అమరావతి

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోకేశ్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టగా, అందుకు లోకేశ్ వినమ్రంగా స్పందించి ధన్యవాదాలు తెలియజేశారు. ఇవాళ (జనవరి 23) మంత్రి లోకేశ్ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్ర విద్యా వ్యవస్థలో భావి తరాల ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు తీసుకురావడంలో లోకేశ్ గారు ముందున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ వాతావరణం కల్పిస్తూ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు కృషి చేస్తూ, యువతకు - మిగతా3లో

## ఇరాన్‌పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు




- భారీగా ఆయుధాలు తరలిస్తున్న అమెరికా!
- ఇరాన్ అణు కార్యక్రమం కొనసాగిస్తే మళ్లీ దాడులు తప్పవన్న ట్రంప్
- అమెరికా హెచ్చరికలతోనే ఇరాన్ ఉరిశిక్షలు నిలిపివేసిందన్న వాదన
- మధ్యప్రాచ్యానికి తరలివస్తున్న భారీ యుద్ధ విమాన వాహక నౌకలు
- ఇరాన్ అల్లర్లలో 20 వేల మందికి పైగా మరణించినట్లు అంచనా
- శాంతి స్థాపన కోసం 'బోర్డ్ ఆఫ్ పీస్' ఏర్పాటు చేసినట్లు ప్రకటన

# ఏపీకి పెట్టుబడుల వెల్లువ

**అమరావతి :** ప్రపంచ పెట్టుబడుల సదస్సులో ఏపీ సత్తా చాటుతోంది. పెద్ద ఎత్తున పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షిస్తోంది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రత్యేక బృందం ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు హాజరైంది. మంత్రి నారా లోకేష్ సైతం ఈ బృందంలో ఉన్నారు. అయితే మన దేశం నుంచి పది రాష్ట్రాలు పెవిలియన్లు ఏర్పాటు చేశాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు పోటీపడ్డాయి. కానీ అందులో ఏపీ ముందు వరుసలో నిలవడం విశేషం. చంద్రబాబు నేతృత్వంలో దావోస్ పర్యటన ఏపీ పారిశ్రామిక చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అని టాక్ నడుస్తోంది. ముఖ్యంగా ఆర్ఎంజెడ్ గ్రూపు లక్ష కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. అయితే లక్ష కోట్లు అనేది సంఖ్యా మాత్రమే కాదు. లక్షలాదిమంది యువత కలలను సాకారం చేసే ఒక భరోసా. విశాఖను డిజిటల్ రాజధానిగా, రాయలసీమను లాజిస్టిక్స్ హబ్ గా మార్చబోతున్న ఈ ప్రాజెక్టులు.. రాష్ట్ర జిడిపి ని పరుగులు పెట్టిస్తాయి అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. దేశంలో ఏపీని అగ్రగామిగా, పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనున్నాయి.ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజంగా ఆర్ఎంజెడ్ ఉంది. ఏపీలో దాదాపు లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే దేశంలో లక్షమందికి ఉద్యోగాలు అందించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వంతో ఆర్ఎం జెడ్ ఒప్పందాలు కూడా చేసుకుంది. రాబోయే ఐదు,ఆరు సంవత్సరాల్లో మూడు ప్రధాన రంగాల్లో ఈ పెట్టుబడులు రానున్నాయి. విశాఖపట్నంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ హబ్ గా, డేటా సెంటర్ క్లస్టర్ గా మార్చేందుకు.. రాయలసీమలో ఇండస్ట్రియల్,, లాజిస్టిక్స్ పార్కు ఏర్పాటుకు ఆర్ ఎం జెడ్ ముందుకు రావడం విశేషం. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ పార్కులు 50 ఎకరాల విస్తీర్ణంలో.. పది మిలియన్ చదరపు అడుగుల భారీ జిసిసి పార్కును ఆర్ఎంజెడ్ అభివృద్ధి చేయనుంది. ఇది అంతర్జాతీయ కార్పొరేట్ సంస్థలను ఆకర్షించడమే కాకుండా.. ఉత్తరాంధ్రలో ఐటి ఎకో సిస్టంను సమూలంగా మార్చి వేయనుంది. భవిష్యత్తు తరాల కోసం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సేవలు అందించేందుకు గాను.. విశాఖ పరిసరాల్లో 1 గిగావాట్ సామర్థ్యంతో భారీ హైపర్ స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ను ఏర్పాటు చేయనున్నారు. 500 నుంచి 700 ఎకరాల్లో విస్తరించే ఈ ప్రాజెక్టు గ్రీన్ ఎనర్జీ ఆధారంగా పనిచేయనుంది. మరోవైపు రాయలసీమలో ఇండస్ట్రియల్ లాజిస్టిక్స్ పార్కు ఏర్పాటు చేసేందుకు కూడా ఆర్ఎం జెడ్ ముందుకు వచ్చింది. టేకులపల్లి వద్ద వెయ్యి ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్కు ఏర్పాటు కానుంది. దీనివల్ల తయారీ, రవాణా రంగాల్లో వేల సంఖ్యలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మరోవైపు మూడో రోజు ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశం అవుతూ వస్తున్నారు చంద్రబాబు. దావోస్ లోని ఏపీ లాంజ్ లో చంద్రబాబుతో ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈఓ ఆదిత్య మిట్టల్ సమావేశం అయ్యారు. మంత్రులు నారా లోకేష్ తో పాటు టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలర్ మిట్టల్ భారీ ఉక్కు కర్మాగార పురోగతిపై చర్చించారు. తొలి దశలో దాదాపు 60 వేల కోట్ల రూపాయలతో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారు. వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూ సేకరణ వంటి వాటిపై చర్చించారు. ఫిబ్రవరి 15 తేదీలోగా అన్ని అనుమతులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థ తమారా లీజర్ సీఈవో సృష్టి సిబులాల్ తో కూడా చంద్రబాబు సమావేశమయ్యారు. పర్యాటక రంగ ప్రాజెక్టులకు సంబంధించి చర్చించారు. ప్రధానంగా పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోనూ.. కోనసీమ, గండికోట,, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్చించారు. దీనిపై తమారా లీజర్ సమస్త సానుకూలంగా స్పందించింది. ఎకో టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్నామని చెప్పింది. మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు కాలిబో ఏఐ అకాడమీ, వట్టికూటి ఫౌండేషన్ ముందుకు వచ్చింది. విశ్వవిద్యాలయాల స్థాయిలో ప్రత్యేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులు అందించేందుకు కూడా సీఎం ప్రతిపాదించారు. విశాఖపట్నంలోని మధురవాడ ఐటి సెజ్ లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కాలిబో సంస్థను చంద్రబాబు ఆహ్వానించారు. మొత్తానికి అయితే ప్రపంచ పెట్టుబడుల సదస్సులో తన హవా చాటుతోంది ఆంధ్రప్రదేశ్.

# వేటుకు వేళాయెరా...



**విజయవాడ :** ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హాజరుపై స్పీకర్, డిప్యూటీ స్పీకర్లు అనుసరిస్తున్న వ్యూహం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు కారణం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. సభకు హాజరుకాకుండా ప్రజాధనాన్ని జీతభత్యాల రూపంలో తీసుకోవడం నైతికంగా తప్పని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే నో వర్క్ – నో పే అనే నినాదాన్ని స్పీకర్ గట్టిగా వినిపిస్తున్నారు. సభకు రాకుండానే హాజరు పట్టికలో సంతకాలు చేసినట్లు వస్తున్న ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ విచారణ జరుపుతుండటం చూస్తుంటే, వైసీపీ ఎమ్మెల్యేలను ఇరుకున పెట్టడానికి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఉన్నట్లు కనిపిస్తోంది.రాజ్యాంగ నిబంధనల ప్రకారం.. ఒక సభ్యుడు వరుసగా 60 పని దినాల పాటు సభాపతి అనుమతి లేకుండా సమావేశాలకు గైర్హాజరైతే, ఆ స్థానాన్ని ఖాళీగా ప్రకటించే అధికారం స్పీకర్‌కు ఉంటుంది. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు పదేపదే ఈ '60 రోజుల నిబంధన'ను గుర్తు చేయడం వెనుక వ్యూహాత్మక ఆలోచన కనిపిస్తోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి ఈ గడువు ముగిసే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడం ద్వారా, ప్రతిపక్షానికి కోలుకోలేని దెబ్బ తీయాలని కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సాధారణంగా ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే ప్రజల్లో సానుభూతి వచ్చే అవకాశం ఉంటుంది. అయితే, ఇక్కడ ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగం, రాజ్యాంగ ఉల్లంఘన అనే రెండు అంశాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. సభకు రాకుండా జీతాలు తీసుకోవడం ప్రజలను మోసం చేయడమేనని, ఓట్లేసిన ప్రజల సమస్యలను సభలో వినిపించకపోవడం రాజ్యాంగ ద్రోహమని ప్రచారం చేయడం ద్వారా ప్రజా వ్యతిరేకత రాకుండా జాగ్రత్త పడుతోంది. ప్రజల్లో ఈ అంశంపై చర్చ మొదలైతే, అనర్హత వేటును ప్రజలే సమర్థిస్తారనేది ప్రభుత్వ అంచనా. ఎథిక్స్ కమిటీ విచారణ ఈ ప్రక్రియలో అత్యంత కీలకంగా మారింది. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోయినా, వారి పేరుతో సంతకాలు ఎలా జరిగాయనే అంశంపై ఫోరెన్సిక్ విచారణకు కూడా వెనుకాడబోమని ప్రభుత్వం సంకేతాలిస్తోంది. ఒకవేళ దొంగ సంతకాలు జరిగినట్లు నిరూపితమైతే, అది కేవలం అనర్హతకే పరిమితం కాకుండా క్రిమినల్ చర్యలకు కూడా దారి తీయవచ్చు. ఇది వైసీపీ ఎమ్మెల్యేలను నైతికంగా ఆత్మరక్షణలో పడేసే అవకాశం ఉంది.వైసీపీ కూడా ఈ పరిణామాలను గమనిస్తూనే ఉంది. ప్రభుత్వం వేటు వేసే వరకు వేచి చూడటం కంటే, వ్యూహాత్మకంగా రాజీనామాలు చేసి మళ్ళీ ప్రజా క్షేత్రంలోకి వెళ్లడం మేలని ఆ పార్టీలోని కొందరు నేతలు భావిస్తున్నారు. అయితే, అనర్హత వేటు పడితే దాన్ని కోర్టుల్లో సవాలు చేసే వెసులుబాటు ఉంటుంది కానీ, ప్రజల దృష్టిలో మాత్రం ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం చాలా తెలివిగా రాజ్యాంగబద్ధత అనే అస్త్రాన్ని ప్రయోగిస్తోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక మలుపు కానున్నాయి. స్పీకర్ కార్యాలయం నుండి వెలువడే నిర్ణయాలు రాష్ట్రంలో కొన్ని నియోజకవర్గాలకు ఉపఎన్నికలను అనివార్యం చేసేలా కనిపిస్తున్నాయి. ప్రజా సమస్యలపై పోరాడటానికి సభను వేదికగా చేసుకోని పక్షంలో, రాజ్యాంగం కల్పించిన అధికారాలను ఉపయోగించి గట్టి నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వం ఏమాత్రం వెనకాడబోమని స్పష్టం చేస్తోంది.

# మిర్చి మాములుగా లేదుగా.. ఎర్రబంగారమేనా...

**గుంటూరు :** గుంటూరు మార్కెట్‌కు మొత్తం 61,000 బస్తాల కొత్త మిర్చి చేరింది. ఇందులో నాన్-ఏసీ 40,000 నుంచి 45,000 బస్తాలు, ఏసీ 15,000 నుంచి 16,000 బస్తాలు వచ్చినట్లు తెలుస్తోంది. మార్కెట్‌కు వచ్చిన సరుకులో, ముఖ్యంగా ఏసీ శాంపిల్స్‌లో తేజా రకాలు అధికంగా కనిపించాయి, ఇది ఆ రకాల ధరలపై ప్రభావం చూపింది.

రకాల వారీగా మిర్చి ధరల వివరాలు:

తేజా రకాలు: తేజా, షార్కు తేజా, రోమి 26 వంటి తేజా సెగ్మెంట్ రకాల ధరలలో గురువారం కాస్త స్లో అయినట్లు కనిపించింది. భారీగా సరుకు రావడం వల్ల ఈ రకాలపై ఒత్తిడి పడింది. కొత్త తేజా రకాలు గరిష్టంగా రూ. 19,000 పలికాయి. ఏసీ తేజా రకాలు రూ. 18,500 నుంచి రూ. 19,000 లోపు అమ్ముడయ్యాయి. షార్కు తేజా, రోమి రకాలు రూ. 17,000 లోపే పలికాయి.

కర్నూల్ డీడీ, నాటు, సీడ్ రకాలు: తేజా రకాల మినహా, ఇతర రకాల మార్కెట్ స్థిరంగా, డిమాండ్‌తో కొనసాగింది. కర్నూల్ డీడీ 341 రకం గరిష్టంగా రూ. 25,000 పలికింది, కనిష్టంగా రూ16,000 క్వింటా అమ్ముడయ్యాయి. మధ్యస్థ రకాలకు రూ. 16,000 నుండి రూ. 20,000 వరకు ధరలు నమోదయ్యాయి. సీడ్ రకాలకు డిమాండ్ తగ్గకుండా, మార్కెట్ బాగానే ఉంది. నెంబర్ ఫైవ్ కొత్త మిర్చి రకాలు రూ. 16,000 నుంచి రూ. 23,000 వరకు, నాణ్యతను బట్టి రూ. 23,500 నుండి రూ. 24,000 వరకు పలికాయి.

బ్యాడిగి రకాలు: 355 బ్యాడిగి కొత్త రకాలు రూ. 16,000 నుంచి రూ. 22,000 వరకు అమ్ముడయ్యాయి. సింజెంటా బ్యాడిగి కొత్త మిర్చి రకాలు రూ. 15,000 నుంచి రూ. 21,000 వరకు పలికాయి.

ఇతర ప్రధాన రకాలు: 2043 ఈ రకం మార్కెట్ బాగానే ఉంది. నాణ్యత ఉన్న మిర్చి లభ్యత తక్కువగా ఉండటంతో, మంచి నాణ్యతకు రూ. 30,000 పైన, ఏసీ రకాలకు రూ. 35,000 వరకు ధరలు నమోదయ్యాయి. సాధారణ క్వాలిటీ రూ. 30,000 నుంచి రూ. 32,000 వరకు పలికింది.

బంగారం: కొత్త మిర్చి రకాలు రూ. 15,000 నుంచి రూ. 20,000 వరకు అమ్ముడయ్యాయి. ఏసీ రకాలు రూ. 19,500 నుంచి రూ20,000 వరకు పలికాయి.

బుల్లెట్: ఈ రకం కూడా బంగారం రకం వలె రూ. 15,000 నుంచి రూ. 20,000 వరకు పలికింది. ఏసీ రకాలు రూ. 19,500 నుంచి రూ. 20,000 వరకు అమ్ముడయ్యాయి.

273 కుబేరా: నాణ్యతను బట్టి రూ. 20,000 నుంచి రూ. 21,000 వరకు, ఒరిజినల్ నాణ్యత రూ. 22,000 వరకు పలికింది. ఏసీ రకాలు రూ. 20,000 నుంచి రూ. 21,000 వరకు పలికాయి.

నాటు రకాలు: రూ. 21,000 నుంచి రూ. 22,000 వరకు అమ్ముడయ్యాయి. 334 రకం కూడా నాణ్యతను బట్టి రూ. 22,000 వరకు పలికింది.

ఆర్మూర్: ఈ రకం రూ. 17,000 నుండి రూ. 17,500 వరకు అమ్ముడై, అమ్మకాలు బాగానే ఉన్నాయి. కొత్తవి రూ. 17,500 వరకు పలికాయి, బుధవారం రూ. 18,000 కూడా జరిగింది. ఏసీ రకాలు రూ. 16,500 నుంచి రూ. 17,500 వరకు పలికాయి.

క్లాసిక్: ఈ రకం రూ. 17,000 పరిధిలో మార్కెట్ నడుస్తోంది.

108 వన్: కొత్తవి రూ. 15,000 నుంచి రూ. 16,000 నుంచి ప్రారంభమై, నాణ్యతను బట్టి రూ. 23,000 వరకు, గరిష్టంగా రూ. 23,500 వరకు పలికాయి.

నాందేడ్ సీడ్ రకాలు: రూ. 15,000 నుంచి రూ. 16,000 పరిధిలో ఉన్నాయి.

ఎల్లో మిర్చి:నాణ్యమైన డీలక్స్ రకాలు రూ. 48,000 నుంచి రూ. 49,000 వరకు అద్భుతంగా అమ్ముడయ్యాయి.

తాలు రకాలు: కొత్త తాలు, డీడీ తాలు, 341 తాలు, నెంబర్ ఫైవ్ తాలు వంటి రంగు తాలు రూ. 15,000 వరకు పలికాయి. మెత్త తాలు రూ. 10,000 నుంచి రూ. 11,000 వరకు, మంచి రంగు తాలు రూ. 13,000 నుండి రూ. 15,000 వరకు పలికాయి. తేజా తాలు రంగు తాలు రూ. 12,500 పరిధిలో అమ్ముడయ్యాయి. 334 తాలు రూ. 10,000 పైన మంచి ధరలు పలికాయి. మొత్తం మీద, గుంటూరు మార్కెట్‌కు భారీగా సరుకు రావడంతో, ముఖ్యంగా తేజా రకాలపై కొంత ఒత్తిడి పెరిగి ధరలు మందగించాయి. అయితే, నాణ్యతను బట్టి ఇతర సీడ్, బ్యాడిగి, నాటు రకాలు స్థిరంగా మంచి ధరలు పలికాయి. మార్కెట్ నాణ్యతపై ఆధారపడి నడుస్తుందని అర్థమువుతుంది.అనేక మిర్చి వెరైటీలు ఇప్పటికే క్వింటాలుకు రూ. 25,000 మార్కును దాటాయి. మిర్చి ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోవడం. నల్లి, ఇతర తెగుళ్ల కారణంగా వేసిన పంట దిగుబడి కూడా ఆశాజనకంగా లేకపోవడమే. కొత్త పంట మార్కెట్‌లోకి వస్తున్నప్పటికీ, ధరలు నిరంతరం పెరుగుతున్నాయి, ఇది ప్రస్తుత ధోరణి కొనసాగుతుందని సూచిస్తుంది. చాలా వెరైటీలకు తదుపరి లక్ష్యం రూ. 30,000 గా ఉంది. ఇప్పటికే పసుపు మిర్చి క్వింటాలుకు రూ. 44,000 చేరుకుంది, ఇది రూ. 70,000 కు వెళ్లినా ఆశ్చర్యపోనవసరం లేదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే ఇది తక్కువ మంది రైతులు మాత్రమే సాగుచేస్తున్నారు. కోల్డ్ స్టోరేజీలలోని స్టాక్ సుమారు 20 రోజులలో ఖాళీ అయిపోయే అవకాశం ఉంది. వ్యాపారస్తులు సరుకు కోసం తీవ్రంగా పోటీపడుతున్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని కూల్చడం ఎవరి తరం కాదు

-మొదటిపేజీ తరువాయి

పనిచేసే తత్వం కలిగిన నాయకుడిగా లోకేష్ బాబు నిలుస్తున్నారని పేర్కొన్నారు. నారా లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీకి మాత్రమే కాదు, రాష్ట్ర భవిష్యత్తుకూ ఒక "గ్రోత్ ఇంజిన్" లాంటి నాయకుడని అభివర్ణించారు. సాధారణంగా అధికారంలో ఉన్నవారు ఇంట్లోనే ఉండి రాజకీయాలు చేయాలని చూస్తారు. కానీ లోకేష్ బాబు నిరంతరం ప్రజల్లో ఉంటూ, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారు. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో సుమారు 25 శాతం వాటా మన రాష్ట్రానికే వచ్చేలా చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇది ఆయన నాయకత్వ పటిమపై పారిశ్రామికవేత్తలకు ఉన్న నమ్మకమే. అభివద్ధి అంటే ఒక్క ప్రాంతానికే పరిమితం కాకూడదని ఆయన నమ్ముతారు. అందుకే అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు కల్పిస్తున్నారు. రాయలసీమను డ్రోన్ హబ్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీకి కేంద్రంగా మారుస్తున్నారు. అమరావతిని క్వాంటం వ్యాలీ, రాజధాని నిర్మాణంతో అభివద్ధి చేస్తున్నారు. వైజాగ్ లో డేటా సెంటర్లు, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీల ఏర్పాటుతో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కంపెనీలను ఆహ్వానిస్తున్నారు. గతంలో దావోస్ పర్యటనలు కేవలం ఫోటో షూట్లకే పరిమితమయ్యేవి. కానీ లోకేష్ బాబు పర్యటన వల్ల ఖోవీ వంటి సంస్థలు విశాఖలో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గ్లోబల్ క్యాపబిలిటీ పార్క్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. మాటల్లో కాకుండా చేతల్లో అభివద్ధి చూపిస్తున్న లోకేష్ బాబు, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే భవిష్యత్తు నాయకుడని ఆకాంక్షించారు. లోకేష్ బాబు కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుతున్నారు. ఆయన కషి వల్ల ప్రపంచ స్థాయి ఇన్వెస్టర్లకు మన రాష్ట్రంపై గట్టి నమ్మకం ఏర్పడింది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో పర్యటించి అక్కడి దిగ్గజ కంపెనీలతో మాట్లాడారు. ఫలితంగానే కాగ్నిజెంట్, డేటా సెంటర్లు వంటివి రాష్ట్రానికి వస్తున్నాయి. వైసీపీ చేసే ఫేక్ ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి జగన్ గారు అసెంబ్లీకి రావాలి. గతంలో చంద్రబాబు గారికి 23 సీట్లు వచ్చినా, ఆయన అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాడారు. కానీ జగన్ గారు 11 సీట్లు వచ్చాయని, 15 నెలల పాటు ఇంట్లో ఉండి తర్వాత వస్తాననడం ప్రజలను అవమానించడమే. గతంలో పోలవరం పూర్తి చేస్తామని మాట తప్పిన వారు, ఇప్పుడు బస్సు యాత్రలు, పాదయాత్రలు చేస్తామంటే ప్రజలు నమ్మరు. తీర్పును గౌరవించని వారికి 2029లో కూడా అంతకంటే ఘోరమైన పరాజయం తప్పదు. అసెంబ్లీకి రాకుండా కేవలం జీతాలు తీసుకోవడం నైతికత అనిపించుకోదు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ గారు తగిన నిర్ణయం తీసుకుంటారని, అవసరమైతే వారిని 'రీకాల్' చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అభివద్ధిని కాంక్షించే ప్రజలే ఈ కూటమిని గెలిపించారని, కుయుక్తులతో దీనిని విడదీయలేరని స్పష్టం చేశారు. ప్రతిపక్షం ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు.

## సీమ జిల్లాలకు నీటి తరలింపు.. సరికొత్త రికార్డు

-మొదటిపేజీ తరువాయి

కలిశారు. 201419 మధ్య కాలంలో టీడీపీ హయాంలోనే 1 పంపు నుంచి 6 పంపుల ద్వారా నీటిని డ్రా చేసేలా సామర్థ్యం పెంపు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక 12 పంపుల ద్వారా నీటిని తోడేందుకు సామర్థ్యాన్ని పెంచేలా పనులు. 12 పంపుల ఏర్పాటుతో పాటు... వంద రోజుల్లో కాల్వల వెడల్పు పనులను రికార్డు స్థాయిలో పూర్తి చేసిన ప్రభుత్వం. హంద్రీనీవా విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టి... సీమ ప్రాంతానికి నీళ్లందించేలా కషి చేసిన సీఎం చంద్రబాబుకు కతజ్ఞతలు తెలిపిన మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాస్. గురువారం నాటికి ప్రాజెక్ట్ డిజైన్ కెపాసిటీని మించి 40.109 టీఎంసీల నీటిని డ్రా చేసి రికార్డ్ సష్టించామని సీఎంతో చెప్పిన మంత్రులు పయ్యావుల, బీసీ జనార్దన్ రెడ్డి. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి స్థాయిలో సద్వినియోగమయ్యేలా ప్రణాళికతో సీఎం వ్యవహరించారన్న మంత్రి పయ్యావుల. సీఎంతో పాటు... హంద్రీనీవా పనులకు సహకరించిన ఇరిగేషన్ మంత్రి నిమ్మలకు ధన్యవాదాలు తెలిపిన సీమ మంత్రులు. రాయలసీమ ప్రాంతంలోని అన్ని రిజర్వాయర్లను, చెరువులను నీటితో నింపాలన్న ముఖ్యమంత్రి. చివరి ఎకరా వరకు నీళ్లందించాలని.. సీమ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసేలా పని చేయాలన్న సీఎం చంద్రబాబు. హంద్రీనీవా నుంచి 50 టీఎంసీల మేర నీటిని డ్రా చేసి మరో రికార్డు సష్టించాలని మంత్రి నిమ్మలకు సీఎం చంద్రబాబు ఆదేశం. ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి తొలివారంలోగా 50 టీఎంసీల నీటిని హంద్రీనీవా కాల్వల నుంచి రాయలసీమ జిల్లాలకు తరలించేలా చర్యలు తీసుకుంటామని సీఎంకు వివరించారు.

## థాంక్యూ పవనన్నా...
## నీ మాటలే నాకు బలం

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజలకు సేవ చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు ఆయనకు భగవంతుడు మరింత శక్తిని, సుఖసంతోషాలను అందించాలని ప్రార్థిస్తున్నాను" అని పవన్ పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ శుభాకాంక్షలపై నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "మీ ఆత్మీయ శుభాకాంక్షలకు, ప్రోత్సాహానికి చాలా ధన్యవాదాలు పవన్ అన్న. మీ ప్రోత్సాహకర మాటలు నా సంకల్పానికి మరింత బలాన్నిచ్చాయి. అర్థవంతమైన విద్యా సంస్కరణలు, బలమైన పారిశ్రామిక వాతావరణం, మన యువతకు మెరుగైన అవకాశాల కోసం నా కృషిని కొనసాగిస్తాను. మీ ఆశీస్సులు, మార్గనిర్దేశానికి నా కృతజ్ఞతలు" అని తన పోస్టులో పేర్కొన్నారు

## 2027 గోదావరి పుష్కరాలు:
## ఇప్పటినుంచే సిద్ధం కావాలి



2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు ఈ పుష్కరాలు జరగనున్నాయి. గోదావరి నది ప్రవహించే పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భక్తుల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా మరో 139 ఘాట్లను నిర్మించాలని నిర్ణయించారు. దీనితో మొత్తం 373 ఘాట్లను నదీ తీరం వెంబడి సుమారు 9918 మీటర్ల పొడవున అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

సమీక్షకు ముందు ముఖ్యమంత్రికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. తన హయాంలో మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే అవకాశం రావడం తన అదృష్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనిత, నారాయణ, నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**జనవరి 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కమలాపురం నియోజకవర్గంలో మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని దయానంద సరస్వతి సేవ ఆశ్రమంలో విద్యార్థుల మధ్య మంత్రి లోకేష్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి అన్నదానం నిర్వహించి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.తెదేపా పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తల నడుమ కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు తినిపించి హ్యాపీ బర్త్డేలోకేష్ బాబు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసుదేవరెడ్డి, ఖాదర్ బాషా, దివాకర్ రెడ్డి, శంకర్ యాదవ్, రాఘవరెడ్డి, సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, శంకర్ రెడ్డి, టివీ సుబ్బారెడ్డి, మస్తాన్ రెడ్డి కరీం, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వల్లూరులో ఐచర్ లారీ ఢీ - వ్యక్తికి తీవ్ర గాయాలు



**జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం**

**గాయపడిన వ్యక్తిని రిమ్స్‌కు తరలింపు!**

**జనవరి 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప - తాడిపత్రి జాతీయ రహదారి వల్లూరు మండల పరిధి లోని ఏ.ఓబాయపల్లి గుడి సమీపంలో శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగి ంది. టిఫిన్ సెంటర్లో టిఫిన్ చేసిన అనంతరం నడుచుకుంటూ తన పంచర్ షాప్ వద్దకు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న వ్యక్తిని వేగంగా వచ్చిన ఐచర్ లారీ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బాధితుడికి తలకు తీవ్ర గాయాలు కాగా! విషయం తెలుసుకున్న వల్లూరు పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వల్లూరు పోలీసులు తెలిపారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**బుట్టాయగూడెం జనవరి23(ప్రజాజ్యోతి):-**రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగు దేశం పార్టీ నాయకులు శుక్రవారం మండలంలోని కన్నారపాడు,ఉర్రింక గ్రామాలలో వృద్ధులకు,వితంతువులకు దుప్పట్లు,చీరలు పంపిణీ చేశారు.ఈ పుట్టినరోజు వేడుకలలో పోలవరం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర అభివృద్ధికి నారా లోకేష్ చాలా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.బొరగం శ్రీనివాసులు చేతుల మీదుగా దుప్పట్లు,చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మొగపర్తి సోంబాబు,రాష్ట్ర జిసిసి డైరెక్టర్ మడకం కనపరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ దెయ్యాల కృష్ణమోహన్, జారం కృష్ణ,తెల్లం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన సందర్భంగా యాచకులకు అన్నదానం

**ఐటీడీపీ అధ్యక్షుడు బాచినేని శ్రీకాంత్ ఆధ్వర్యంలో**

**భద్రాచలంలోని సాయిబాబా ఆలయం వద్ద సేవా కార్యక్రమం**




**ఎటపాక,జనవరి 23, ప్రజాజ్యోతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు,యువనేత, యువగళం అధిపతి నారా లోకేష్ బాబు 43వ జన్మదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.భద్రాచలం జూనియర్ కాలేజ్ సమీపంలో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయం వద్ద పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండల ఐటీడీపీ అధ్యక్షుడు బాచినేని శ్రీకాంత్ ఆధ్వర్యంలో 30 మంది యాచకులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ బాబు ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేయాలన్న సంకల్పంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బాచినేని శ్రీకాంత్ ఎటపాక ప్రజాజ్యోతి ప్రతినిధికి తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సొసైటీ పీఏసీఎస్ చైర్మన్ మరియు శ్రీ సాయిబాబా ఆలయ సెక్రటరీ అబ్బినేని శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మోతుగూడెంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**మోతుగూడెం,జనవరి 23, ప్రజాజ్యోతి :**మోతుగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేగి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు మాట్లాడుతూ, తండ్రికి మించిన తనయుడిగా తెలుగుదేశం పార్టీలో రాణిస్తూ, ప్రపంచం నలుమూలల తిరుగుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్న యువ నాయకుడు నారా లోకేష్ నాయకత్వం మరింత వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఊలయ్య, కరణం శ్రీను బాబు, దారబాబు, అంగా శ్రీను, ఏసు, బాబురావు, సుశీల, రజిని, చిరంజీవి, మిల్లు ఏసు, చుక్కల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో టిడిపి శ్రేణుల సంబరాలు**

**బొల్లా పుల్లయ్య ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల నిర్వహణ**

**ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు,రోగులకు పండ్లు,బ్రెడ్ల పంపిణీ**


**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు,విద్యాసామగ్రి అందజేత**

**ఎటపాక,జనవరి 23,ప్రజాజ్యోతి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను శుక్రవారం పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని టిడిపి మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్?లను పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర అవసరమైన విద్యాసామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ,యువగళం పాదయాత్ర ద్వారా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి నారా లోకేష్ తండ్రికి తగ్గ తనయుడని నిరూపించారని అన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన తొలి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు.యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజాభిమానాన్ని సంపాదించుకుంటున్న యువ నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు. ఆయన మరిన్ని కీలక పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని దేవుడు ఆయుష్షు, ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దానె రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఏసుపాక బాలాజీ, వైస్ ప్రెసిడెంట్ దాసరి పెదబాబు, బూత్ ఇన్‌చార్జ్ దాసరి శ్రీకాంత్, పూస శ్రీకాంత్, కొప్పుల శివయ్య, ప్రణయ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్


**టిడిపి నేత కదిరికోట ఆదెన్న,**

**జనవరి 23 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి )** యువగళం పాదయాత్రతో రాక్షస పాలనకు సమాధి కట్టి రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేసి కూటమి ప్రభుత్వాన్ని జైత్రయాత్రగా నడిపిస్తున్న గొప్ప యువ నాయకుడు నారా లోకేష్ అని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలో సోగనూరు రోడ్డు, ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ అండ్ ఎన్.బి.కె ఫ్యాన్స్ సభ్యులు, టిడిపి ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, సప్లయర్స్ బంగారప్ప ల ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి గౌ శ్రీ నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి, తనయులు అయిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దావోస్ పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ కోసం వారిద్దరూ చేస్తున్న, శ్రమిస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు వస్తూ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత నారా లోకేష్ దక్కిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బొంబాయి అంజనేయ సేట్, ఎస్.సాల్మన్, పందికోన సురేష్, తగరం ఈరన్న, చేనేత శంకర్, జాలవాడి ఏసన్న, కె.ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపి మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు






గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణం వెంకట శివుడు యాదవ్ స్వగృహం నందు శ్రీ నారా లోకేష్ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ గారితోపాటు గుత్తి మండలం టీడీపీ నాయకులు హాజరు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూలోకేష్ సాగించిన యువగళం పాదయాత్ర ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనిలిచిపోయిందిరాష్ట్రాభివృద్ధికి పాదయాత్ర అనుభవాలు చాలా ఉపయోగపడుతున్నాయి. రాబోయే రోజుల్లో లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు వెళుతుందని, కార్యకర్తల సంక్షేమం కోసం లోకేష్ గారు చేసిన సేవలు కార్యకర్తలు మరచిపోరని తెలిపారుగతంలో పెట్టుబడుల కోసం దావోస్ సదస్సు వెళ్లకుండా ఎంతీఎజూ నాయకులు అక్కడ చలి ఎక్కువగా ఉంటుందని కొంటి సాకులు చెప్పారు కానీ అదే మా నాయకుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 75 సంవత్సరాల వయసులో కూడా చలిని లెక్కచేయకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టబడుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు..అదే విధంగా తన పుట్టిన రోజున కూడా దావోస్ లో పర్యటిస్తూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు కోసం నిరంతరం కష్టపడుతున్న వ్యక్తి నారా లోకేష్ బాబు రాష్ట్ర విద్య రంగానికి , వ్యవసాయ రంగానికి ,పరిశ్రమలు రంగానికి ముఖ్యంగా యువత భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకున్న వెళుతున్న వ్యక్తి మన నారా లోకేష్ బాబు అని తెలపడం జరిగింది...గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వదిలి వెళ్ళిపోతే ఎన్డీఏ కూటమి ఏర్పడిన తర్వాత మన నారా లోకేష్ బాబు గారు అహర్నిశలు కష్టపడుతూ ఈ 18 నెలల్లో నే రాష్ట్రానికి అభివృధి బాటలు వేసారు ....ఈ కార్యక్రమంలో, గుత్తి మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరైనారు......

## ఘనంగా నారా లోకేష్ 43వ పుట్టినరోజు వేడుకలు నిర్వహణ






**కూనవరం,జనవరి 22, ప్రజాజ్యోతి:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం గ్రామంలో విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్? 43వ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఎన్టీఆర్? విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్? కట్? చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన పార్టీ నాయకులు,విద్యా, ఐటీ శాఖల మంత్రిగా నారా లోకేష్? ఆంధ్రప్రదేశ్? రాష్ట్రానికి విదేశాల నుంచి అనేక ప్రముఖ కంపెనీలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా యువతకు, విద్యావంతులకు ఉపాధి అవకాశాలు పెంచేలా ఐటీ కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానించడం అభినందనీయమన్నారు.అలాగే విద్యా రంగంలో నూతన విధానాలతో అభివృద్ధికి బాటలు వేస్తూ, పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. తన 43వ పుట్టినరోజు సందర్భంగా రెండు లక్షల మంది నిరుపేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చరిత్రాత్మక నిర్ణయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని నారా లోకేష్?కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గుంతకల్లు పట్టణంలో NRI నారాయణ రక్షందా ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాల లకు అనుమతులు ఇవ్వకూడదు

**ప్రభుత్వ జూనియర్ కళాశాల పునాధులను కాపాడండి**

**పేద విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేకపోతే ఎక్కడికి వెళ్ళాలి...?**

**ఏఐఎసఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్**




**గుంతకల్లు జనవరి 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో ఎనర నారాయణ రక్షందా ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాల లకు అనుమతులు ఇవ్వకూడదు అంటూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం గుంతకల్లు ఆర్డీవో కార్యాల యంనందు ఏఓ భూషణ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస?ఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ ఎన?ర? నారాయ ణ రక్షందా జూనియర్ కళాశా లకు అనుమతులు తీసుకోవ డం జరిగింది.ప్రైవేట్ కార్పొ రేట్ జూనియర్ కళాశాలలు గుంతకల్లు పట్టణంలో చాలా పెరిగాయి ఇలాంటి కళాశాలకు అనుమతులు ఇస్తే రాబోవు కాలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ తగ్గిపో యే అవకాశాలు వస్తాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల లు మూసిపోయే అవకాశాలు ఉన్నాయ్ ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర వ్యాతంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఏర్పడి రాష్ట్రంలో దాదాపు 2000వేల పాఠశాలలు మూసి వేయ్యడం జరిగింది.కాబట్టి వీటిని దృష్టిలో పెట్టుకొని గుంతకల్లు పట్టణంలో ఇలాంటి జూనియర్ కళాశాల కు అను మతి ఇవ్వకూడదు అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస?ఫ్ గా కోరుచున్నా ము ఈ కార్యక్రమంలో ఏఐఎస?ఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హన్, పట్టణ నాయకులు వంశీ, గిరి, ముత్యార్ నౌషాద్, మధు, సుధాకర్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరు టిడిపి కార్యాలయంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు..





**కంబదూరు జనవరి 23(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, ...** కంబదూరు మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం నందు ఏపీ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43 వ పుట్టినరోజు వేడుకలను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పరస్పరం ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, దండా వెంకటేశులు, ఆవుల తిప్పేస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మారుతి, సింగల్ విండో అధ్యక్షులు బాబయ్య, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లిరాజా, బిల్లే ప్రభాకర్ తదితర టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల యొక్క ఫీజుల దోపిడీలను అరికట్టాలి

**: పిడిఎస్ యు నియోజకవర్గ కార్యదర్శి వి. వినోద్**

**గుంతకల్లు పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు తొత్తుగా పని చేస్తున్న జిల్లా ఆర్ఓ**




**గుంతకల్లు జనవరి 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల దోపిడీని అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు గుంతకల్లు నియోజకవర్గం కార్యదర్శి వి.వినోద్ డిమాండ్ చేశారు. శుక్రవారం పిడిఎస్ యు ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణం సిపిఐ ఎమ్.ఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడు తూ గుంతకల్లు పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల యొక్క ఫీజుల దోపిడీలను అరికట్టాలి అదేవిధంగా గుంతకల్లు పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు ఒక్క కళాశాలలో కూడా సరైన మౌలి క సదుపాయాలు లేవు అదే విధంగా బిల్డింగులు కూడా సరిగ్గా లేని పరిస్థితుల్లో ఏ విధంగా సౌండ్ పొల్యూషన్ ఉన్నాయి అంతేకాకుండా విద్యార్థుల దగ్గర విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర విచ్చలవి డిగా ఫీజుల దోపిడీలు చేస్తూ విద్యార్థులను విద్యార్థి తల్లి దండ్రులను అసభ్యకరంగా మాట్లాడడం జరుగుతోంది. గుంతకల్లు పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు కాసు లకు కక్కతి పడుతున అనంత పురం జిల్లా ఆరవో ఒక్కసారి కూడా గుంతకల్లు పట్టణానికి వచ్చి కార్పొరేట్ ప్రైవేటు కళాశాలను విజిట్ చేయలేని పరిస్థితి కావున తక్షణమే ప్రైవే ట్ కార్పొరేట్ కళాశాలలపైన వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలోన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమా లకి శ్రీకారం చుట్టూతామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ట్రెజరర్ బి.రోహిత్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆర్.మధు, నియోజకవర్గ నాయకులు రాజేష్, పవన్, జగన్, సాయి, ప్రదీప్, హేమంత్, సురేష్, వినయ్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# పి.ఎస్.యు విద్యార్థి సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**జనవరి 23 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** ఎమ్మిగనూరు పట్టణంలోని పి.ఎస్.యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్స్ ను ఎమ్మిగనూరు పట్టణంలోని డి.ఎస్.పి ఎన్.భార్గవి మఠ్రివాడ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది.అనంతరం డి.ఎస్.పి మాట్లాడుతూ నేటి యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దవని. యువత చెడు మార్గంలో నడవకుండా ఉండేందుకు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టి వారిని చైతన్యం చేయాలనీ అన్నారు. అనంతరం పి.ఎస్.యు జిల్లా కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడుతూ పెడదారి పట్టే ప్రమాదం పెరుగుతోందని వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని సరైన దారిలో నడిపించేందుకు పి.ఎస్.యు విద్యార్థి సంఘంగా కృషి చేస్తామని తెలుపుతూ విద్యార్థులు చదువు పై దృష్టి సారించి,సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి.ఎస్.యు విద్యార్థి సంఘం నాయకులు కార్తిక్, హర్షవర్ధన్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి, 23 ...**ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రధానమంత్రి స్వనిది కింద చిరు వ్యాపారులకు చెక్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది.ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన 299 మంది లబ్ధిదారులకు 38 లక్షల రూపాయలు క్రెడిట్ కార్డు ద్వారా భూమా అఖిలప్రియ అందించారు.కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల గురించే ప్రజల సమస్యల గురించి ఆలోచిస్తుందని అందులో ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తుంది అని, గత ప్రభుత్వంలో ఎక్కడా కూడా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చేవారు కాదని ఈ ప్రభుత్వం అలా కాదని మహిళలు ముందుకు వచ్చి వారి సొంత కష్టంతో నిలబడ్డానికి ఎన్నో విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. మన మంత్రి నారా లోకేష్ అన్న జన్మదిన సందర్భంగా ఈ చెక్కులు పంపిణీ చేయడం అనేది చాలా సంతోషంగా ఉందని ఆళ్లగడ్డ ప్రజలు మరియు టీడీపీ పార్టీ తరఫున నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కేక్ కట్ చేయడం జరిగింది.

# గార్డి వంక కల్వర్టుపై రక్షణ గోడ నిర్మించాలి



**దొర్నిపాడు ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 23 ....** దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు, కంపమల్ల,హరీవరం ప్రధాన రహదారిలో క్రిష్టిపాడు గార్డివంక కల్వర్టుపై రక్షణ గోడ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. కల్వర్టుకు ఇరువైపుల రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంట్టున్నాయని వాహనచోధకులు, ప్రయాణికులు ఆందోళన చెందుతు న్నారు. ఈకల్వర్టును సమాంతరంగా ఏర్పాటుచేశారు. ధోర్నిపాడు కేసికెనాల్ నుండినిత్యంనీరుపారుతు ఉంట్టుంది వర్షంపడితే కల్వర్టు పైనీరుచేరి పారుతుండడంతో వాహన ఛోధకులకు రోడువెడల్పుఅంత్తు పట్టకతరుచు ప్రమాదాలు బారినపడుతున్నారు.. ఇదివరకు వరిగడ్డి ట్రాక్టర్లు శనగ ట్రాక్టర్లు ధారిపైనీరు ప్రవహిస్తుఉండడంతో రోడ్డును అంచనా వెయలేక దింతో ట్రాక్టర్లు భైకులు అటోలు వంకలో పడిపోతున్నాయి. ఇలాంట్టి సంఘటనలు పునరావృతం కాకుండ కల్వర్టుకు ఇరువైపుల రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# బోడెమ్మ సత్రాన్ని వెంటనే బ్రాహ్మణులకు అప్పగించాలి..

**రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వెంకట రామ రాజు డిమాండ్**



**ఆళ్లగడ్డ జనవరి 23 ప్రజా జ్యోతి న్యూస్...** వైజాగ్ లో ఉన్న బోడెమ్మ సత్రానికి(బ్రాహ్మణుల అపకారం అపరకర్మల భవనం) స్థానిక కార్పొరేటర్ తాళం వేయడాన్ని ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య మాజీ అధ్యక్షులు వెంకటరామరాజు పేర్కొన్నారు. ఆళ్లగడ్డలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ బోడెమ్మ సత్రాన్ని తక్షణమే బ్రాహ్మణులకు అప్పజెప్పాలని లేనిచో బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. సీఎం ఈ విషయంలో జోక్యం చేసుకొని సమస్య ను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ సమస్య విషయంలో విశాఖపట్నం జిల్లా బ్రాహ్మణ సోదరులకు బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అండగా నిలుస్తుందని రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలకు కన్వీనర్ నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


# టేకులబోరులో ఎంపీడీవో కార్యాలయ ప్రారంభం

**ప్రజలకు మరింత చేరువైన పాలన**



**కూనవరం,జనవరి 23, ప్రజాజ్యోతి ...**కూనవరం మండలం లోని టేకులబోరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.గతంలో హాస్టల్‌గా ఉన్న భవనాన్ని పునరుద్ధరించి ఎంపీడీవో కార్యాలయంగా మార్చారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూనవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, కూనవరం ఎమ్మార్వో ధర్మేంద్ర, ఎంపీడీవో ఆశీర్వాదం ,డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథం పాల్గొన్నారు.అలాగే మండల జడ్పీటీసీ గుజ్జ విజయ,జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర కుమార్,ఉపాధ్యక్షులు బుడుగుల బద్రి,తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమామహేశ్వరరావు,పొడియం అప్పారావు తదితరులు హాజరయ్యారు.అతిథులు కొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇకపై ఎంపీడీవో కార్యాలయ సేవలు కూనవరం మరియు టేకులబోరు పరిసర గ్రామాల ప్రజలకు మరింత దగ్గరగా, సులభంగా అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు.


# లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం లో వసంత పంచమి వేడుకలు





**కనిగిరి జనవరి 23 ప్రజాజ్యోతి...** కనిగిరి కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం లో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా శ్రీ మహా సరస్వతీ అమ్మవారి ఆలయం లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. పిల్లలు, చిన్నారులు అక్షరాభ్యాసాలు , సరస్వతీ అమ్మవారికి పూజలు విశేషంగా నిర్వహించారు. వసంత పంచమి విశిష్టత చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం గా పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది. కేటీఆర్ టెక్నో స్కూల్ విద్యార్థులు తో పాటు, పిల్లలు, తల్లిదండ్రులు వసంత పంచమి వేడుకలులో పాల్గొన్నారు. దేవస్థానం అర్చకులు చోడా వీరభద్రస్వామి పూజలు నిర్వహించి భక్తులుకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సూరా రఘురామిరెడ్డి గారు, ప్రిన్సిపాల్ ఎస్వీఎల్ నారాయణరావు గారు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో చిన్నారులకు అక్షరాభ్యాసం



**గుంతకల్లు జనవరి 23 (ప్రజా జ్యోతి):** శుక్రవారం వసంత పంచమి పురస్కరించుకొని కాపురం గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయంలో ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ, ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతిదేవ స్థానంలో స్వామి అమ్మవార్లకు వైభవంగా అభిషేకం పూజల నిర్వహించా రు. వసంత పంచమి సందర్భం గా చెన్నకే శవ స్వామి,రాకేశ్ స్వామి చేతుల మీదుగా చిన్నా రులకు అక్షరాభ్యాసం చేయిం చడం జరిగింది. అనంతరం పద్మశ్రీ /శ్రీనివాస్ చక్రవర్తి చేతు ల మీదుగా హనుమాన్ ప్లే స్కూల్ చిన్నపిల్లలకు పలక బలపం బుక్స్ పెన్నులు స్వామి అమ్మ వారి చిత్రపటం వారికి ప్రసాదం గా ఇవ్వడం జరిగింది. ఆలయ అర్చకులు రాకేష్ స్వామి చెన్నకేశవ స్వామి మాట్లాడు తూ దేవస్థానం నందు ప్రతి రోజు ప్రతినిత్యం ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరగటం పట్టణ, పల్లె, రాష్ట్ర ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ఆలయ ధర్మకర్త విశిష్ట పూజ కార్యక్రమాలు నిర్వహిస్తుంటా రు. ఆలయ ధర్మకర్త తలారి తేజ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి నిత్యా అన్నదాన ఆశ్రమం నందు వందలాది మంది భక్తాదులు అన్నప్రసాదన్ని స్వీకరిస్తుంటా రు.శ్రీ లక్ష్మీ నారాయణస్వామి నిత్యాన్నదానాశ్రమానికి ధన ధాన్య వస్తురూపమైన భక్తాదు లు మీ వంతు సహాయ సహకారాలు అందించి స్వామి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ఆలయ ధర్మకర్త ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది హనుమాన్ ప్లే స్కూల్ టీచర్స్ , భక్తులు పాల్గొన్నారు.

# వేడంగి ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం.



**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 23.** నియోజకవర్గ పరిధిలో గల వేడంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా శుక్రవారం గ్రామంలోని మూడు నుండి ఐదు ఏళ్ల వయస్సు గల చిన్నారులకు పాఠశాల ఆవరణలోని సరస్వతి దేవి విగ్రహం వద్ద అర్చకులు కె భీమేశ్వరరావు అక్షరాభ్యాసం చేయించారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి విశ్వేశ్వరరావుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. పెద్దిరాజు, విద్యా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ జన్మదిన సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి భాస్కర్ల సూచనల తో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు

**టిడిపి మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..**

**యువగలం అధినేత నారా లోకేష్ 43వ పండుగ రోజులా.... జరిగిన పుట్టినరోజు...**





**చింతూరు జనవరి23 ప్రజాజ్యోతి ...** ఐటీ, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ 43వ జన్మదిన శుభ సందర్భంగా మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తొలుత భారీ కేకును కార్యకర్తలు నాయకుల సమక్షంలో కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ పండుగ వాతావరణాన్ని తలపించింది. నారా లోకేష్ బాబు నాయకత్వం వర్ధిల్లాలని తెలుగు తేజం తో ఆంధ్ర వని వెలుగొందాలని కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద టీడీపీ మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు యువకులు ఉత్సాహంగా వచ్చి రక్తాన్ని 20 మంది ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ నేడు తరచు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని అత్యవసర సమయంలో రక్తం కొరత వలన అనేకమంది మృతి చెందుతున్నారని అంతేకాకుండా రక్తహీనతతో బాధపడే వారికి తగిన గ్రూపు రక్తం దొరకడం చాలా కష్టంగా మారిన నేటి కాలంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని తెలుపగానే స్వచ్ఛందంగా యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో రక్తహీనతతో బాధపడేవారు ఎందరో ఉన్నారని తల సేమియా తో బాధపడే వారికి ఈ దాతల రక్తం ఎంతో ఉపయోగపడుతుందని ఒక వ్యక్తి చేసిన రక్తదానం మరో వ్యక్తికి ప్రాణదానంలా మారుస్తుందని అందుకే ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వారి ఆరోగ్యానికి మేలు చేస్తుందని పరులకు పరోపకారం చేసే ప్రాణాలు రక్షిస్తుందని ఆయన అన్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ కోటిరెడ్డి మాట్లాడుతూ రక్తదానం వంటి మానవ అవసరాల పనులు చేపట్టడం ఎంతో విలువైనదని ప్రాణం విలువ వెలకట్టలేనిదని ప్రాణాలు నిలిపే ఇటువంటి కార్యక్రమాలు మునుముందు మరింత గా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాణదాతలుగా ప్రతి ఒక్కరు నిలవాలని అన్నారు రక్తదానం శిబిరం ఏర్పాటు చేయటం అనే ఆలోచన జమాల్ ఖాన్ కు గారికి వచ్చినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు అంతేకాకుండా ఆసుపత్రిలో మార్చురి సేవ పంచనామా భవనం కట్టించడం రోగులకు బెడ్ల పై దుప్పట్లు. త్రాగునీటి సమస్యకై 1,50,000తో మంచినీటి బోరు అడిగిన వెంటనే ఏర్పాటు చేయడం రోగులకు చలికాలంలో దుప్పట్లు వంటివి అందజేసి వారు ధాతృత్వాన్ని చాటుకున్నారని ఈ సందర్భంగా కొని ఆడారు. బిజెపి మండల అధ్యక్షులు బట్ట లక్ష్మణరావు మాట్లాడుతూ జమాల్ ఖాన్ గారి ఏజెన్సీలో ఎంతో ప్రజా సేవలకు తోడ్పాటుగా ఉంటుందని కేవలం ఇటువంటివి కాకుండా వరదలు అగ్ని ప్రమాదాలు వంటి సమస్యలు ఏర్పడినప్పుడు కూడా ఆయన తన వంతు సాయంగా ఆదుకోవటం జరుగుతుందని ఇటువంటివారిని స్ఫూర్తిగా తీసుకొని కలిగిన వారు సేవా కార్యక్రమాలు కు ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాజీ మండల అధ్యక్షులు ఓబులనేని రామారావు చౌదరి, ఎండి జహంగీర్, ఆకోజు నూక చారి, సొసైటీ చైర్మన్ చిట్టిబాబు, డైరెక్టర్ చంద్రయ్య, తుర్రం ముత్తయ్య, క్లస్టర్ ఇంచార్జ్ ఓ నరసింహారావు, నాగ మంగ వేణి, మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, బొక్కిలి రాంబాబు, బిజెపి ఎస్టీ మోర్చా మాజీ కార్యదర్శి సుప్రజ, చిట్టిబాబు. నామాల శ్రీనివాసరావు, ముత్యాల శ్రీరామ్, కట్ట శంకర్, ప్రసంగి, ఎండి రియాజ్, జాఫర్, కాళ్ళ అప్పలరాజు, శిబిరంలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ స్పందన, శివకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ శేఖర్, హెడ్నర్స్ కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరం -- కాట్రేనికోన (వయా) అయినాపురం బి.టి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు.



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి..**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఎన్నో ఏళ్లుగా మరమ్మ త్తులకు నోచుకోని కీలక రహదారికి ఇక శాశ్వత పరిష్కారం దిశగా అడుగు పడిం ది.ఈ రహదారి గత అనేక సంవత్సరా లుగా దెబ్బతిని ప్రజ లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెం టనే ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టిన దాట్ల సుబ్బరాజు ఈ రోడ్డుకు న్యాయం చేయాలనే సంకల్పంతో ముందడుగు వేశారు. ఈ రోడ్డు నిర్మాణ అవసరాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, సంబంధిత శాఖ మంత్రిని పలుమార్లు కలిసి, అవసరమైన 7 కోట్ల 59 లక్షలు నిధులను సాధించి, ఈ రోడ్డు పనులను ప్రారంభించే స్థాయికి తీసుకువచ్చారు.ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే రెండు మండలాల్లోని అనేక వేల మంది ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం అందుబాటులోకి వస్తుంది. ప్రయాణ సమయం తగ్గి, వ్యాపారం--వ్యవసాయం--విద్య తదితర రంగాలకు మరింత ఊపునిస్తుంది.ప్రజల కష్టాలను తెలుసుకొనొ వాటికి పరిష్కారం చూపే నాయకత్వానికి ఇదే నిదర్శనం.ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న శ్రీ దాట్ల సుబ్బరాజు కి హృదయపూర్వక అభినందనలు తెలిపిన నియోజకవర్గ ప్రజలు.

## చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### జన సంద్రమైన కమ్మవారిపల్లె ...



**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్ల మండలంలోని కమ్మవారిపల్లెకు చెందిన టిడిపి యువ నాయకులు చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలను తిలకించేందుకు మారుమూల గ్రామాల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు వేలాదిగా కమ్మవారిపల్లెకు తరలివచ్చారు వీరి సమూహంతో కమ్మవారిపల్లె ఒకసారిగా జనసంద్రంగా మారిపోయింది మహిళలు సైతం ఆనంద డోలికల్లో తెలియాడుతూ ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు శు క్రవారం పోరుమామిళ్ల మండలంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కమ్మవారిపల్లెలో చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిసిసి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జనసంద్రం చూస్తుంటే నోట మాట రావడం లేదని రైతు కుటుంబం నుండి తాను రాజకీయాల్లోకి వచ్చానని పార్టీలో పని చేసే వారందరికీ తన సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామన్నారు అనంతరం చెరుకూరి రవి కుమార్ తో కలిసి టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళల మధ్య మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ జన సమూహంతో ర్యాలీ నిర్వహించారు తదనంతరం గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల నుండి తరలివచ్చిన కార్యకర్తలకు నాయకులకు ఈ కార్యక్రమాలకు వేల సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు హైదరాబాదు నెల్లూరు నుంచి వచ్చిన జబర్దస్త్ కళాకారులు తమ కళా ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో నాలుగుమండలాల నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర



**కనిగిరి జనవరి 23 ప్రజాజ్యోతి...** శనివారం అనగా నేడు ఉదయం 8.00 గంటలకు కనిగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పురపాలక సంఘం కార్యాలయం నుండి బొడ్డుచావిడి మరియు గుడ్ మార్నింగ్ టీ షాప్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ద్వారా ప్రతిజ్ఞ చేయించబడును. అనంతరం ఎంఎస?ర్ రోడ్డు నందు మొక్కలు నాటే కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా శాసన సభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, మరియు మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, గౌరవ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొనుదురు.


## పొరుమామిళ్లలో లోకేశ్ జన్మదిన వేడుకలు





**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** వేణుగోపాల్ స్వామి గుడి నుంచి బస్టాండ్ వరకు రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వేలాది మందికి అన్నదానం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి నారా లోకేశ్ ఎంతో కృషి చేస్తున్నారని వారన్నారు. ఈకార్యక్రమంలో రితిష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మహాజరయ్యారు.

## విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి ...**డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పరిధిలో ముమ్మిడివరం నగర టిడి పి అధ్యక్షులు కట్ట సత్తిబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ మరి యు ముమ్మడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ముమ్మిడివరం గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పాలు బ్రెడ్ ఫ్రూట్స్ అందజేశారు. తదుపరి యువనేత ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ముమ్మిడివరం బల్లగెటు సెంటర్లో ఉన్న అన్న క్యాంటీన్లో ఉచితంగా పేదలకు భోజన సదుపాయం ఏర్పాటు చేసిన గౌరవ ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు నిర్వహించారు ఈ సందర్భంగా జన్మదిన ప్రత్యేకంగా స్పెషల్ వెజిటబుల్ బిర్యానీ తో పాటు స్వీట్ ఐటమ్స్ తయారు చేయించి పేదలకు ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ నారా లోకేష్ యువతకు స్ఫూర్తి విద్య ఉపాధి అభివృద్ధి లక్ష్యంగా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడు లోకేష్ అని లోకేష్ జన్మదిన సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవాలని ఎంతో సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయో గపడే కార్యక్రమాలు చేపట్టాల ని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, మార్కెటింగ్ చైర్ప ర్సన్ ఓగూరి భాగ్యశ్రీ, చెల్లి అశోక్, దొమ్మేటి రమణ కుమా ర్, అర్ధాన్ని శ్రీనివాసరావు,తాడి నరసింహారావు, గొల్ల కోటి దొరబాబు, సాగి సూరిబాబు రాజు, కాకర్లపూడి రాజేష్, పొద్దోకు నారాయణరావు, నడింపల్లి సుబ్బరాజు,గుద్దటి జమ్మి, ములపర్తి బాలకృష్ణ, కదలి నాగు, అడబాల సతీష్, విళ్ళ వీరస్వామి నాయుడు,చిక్కాల అంజి బాబు,గొల్లపల్లి గోపి, యాళ్ల ఉదయ్, సరిపెల్ల శ్రీనివాసరాజు, తాడి జానకిరామ్,దాట్ల బాబు, రెడ్డి శ్రీను, రెడ్డి సుబ్బారావు, కంచర్ల సురేష్, జాగు సత్తిబాబు, కుంచనపల్లి నారాయణ, నిమ్మకాయల విషు, రేకాడి రాంబాబు, దూడల స్వామినా యుడు, బాల ప్రసాద్, మెండి కమల, బొక్క రుక్మిణి, కుడిపూడి మల్లేశ్వరి, ప్రసన్న, బద్రి రమాదేవి, దంగేటి శ్రీనివాస్, పాయసం చిన్ని, నడిమిట్టి సూర్య ప్రభాకర్, కాకి మాణిక్యం, బొబ్బిలి, కటికతల నాని, చింతలపూడి బాబురావు, చింతల పూడి కొండబాబు, రంకిరెడ్డి రాంబాబు,జానిపల్లి సత్యనారాయణ, చిన్న కొత్తలంక రాజుగారు, పొత్తూరి నాగరాజు, కుంచే శ్రీను, మొదలగు వారు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు.





**గుత్తి జనవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ ...** అనంతపురం జిల్లా గుత్తి పట్టణం ఆర?స్ రోడ్ నందు ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం నందు భగత్ సింగ్ బోస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ బోస్ ఫెడరేషన్ నాయకులు నిజాముద్దీన్, నాగేంద్ర గార్ల అధ్యక్షతన ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుత్తి డీజిల్ లోకో షెడ్ సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ యు.రమేష్, గుత్తి డీసెల్ లోకో షెడ్ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సెక్రెటరీ ఎస్ సుభాష్ బాబు, ఎస్ సి ఆర్ ఈ ఎస్ గుత్తి డీజిల్ బ్రాంచ్ చైర్మన్ కే మంజునాథ్ , సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాసులు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాయకులు దేశాయి నాగరాజు , ఏపీటీఎఫ్ మండల నాయకులు రామచంద్ర హ్యూమన్ రైట్స్ జిల్లా జనరల్ సెక్రెటరీ సి. వెంకటేశ్వర్లు రెడ్డి , హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి రమేష్ , ఎస?ఫ? జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది. అనంతరం వక్తలు మాట్లాడుతూ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ (నేతాజీ) భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన నాయకుడు అని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని నమ్మి, 'ఆజాద్ హింద్ ఫౌజ్' (ఐ ఎన్ ఏ)ను స్థాపించి,జై హింద్ ఢిల్లీ చలో వంటి నినాదాలతో దేశభక్తిని రగిలించారు అని నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను, వంటి నినాదాలతో ప్రసిద్ధి చెందారు అని,1945లో విమాన ప్రమాదంలో మరణించారని ప్రచారం జరిగినా, ఆయన మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా, చర్చనీయాంశంగా మిగిలిపోయింది అని నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస?ఫ? గుత్తి మండలం నాయకులు నవీన్ యాదవ్, గౌతమ్ జగదీష్, గుత్తి సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు వేణుగోపాల్, గోవిందరాజులు, డి నారాయణ, సభ్యులు లూథర్, గజేంద్ర సింగ్, నాగేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, షిరిన్, రోషిని, స్వాతి, వెంకటేశ్వర్లు, లోకేష్ శ్రీనివాసులు, షేక్షావలి, విజయరాజు, ఈశ్వరయ్య ,పవన్ కుమార్ , లెక్చరర్ రామాంజనేయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## సిపిఎం ఆరోపణలు నిరాధారం

### - ఆత్మపరిశీలన చేసుకోవాలి
### -ఎమ్మెల్యేను అగౌరవపరిస్తే చూస్తూ ఊరుకోం: పోడియం అప్పారావు



**కూనవరం,జనవరి 23, ప్రజాజ్యోతి:** పోలవరం జిల్లా కూన వరం మండలం కూటూరు గ్రామపంచాయతీ స్వర్ణ సచివాల యం ప్రారంభ కార్యక్రమానికి సంబంధించి సిపిఎం పార్టీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు అన్నారు.ఈ నెల 21వ తేదీన కూటూరు గ్రామంలో జరిగిన సచివాలయం ప్రారంభ కార్యక్రమానికి సంబంధించి ప్రోటోకాల్ ప్రకారం మండల ఎంపీడీవో మరియు ఆయా గ్రామ పంచాయతీ సెక్రెటరీల ద్వారా సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పి టీసీలకు ముందుగానే సమాచారం అందించామని తెలిపా రు.ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 10 గంటలకు కూటూరు గ్రామానికి చేరుకున్నారని, అయితే స్థానిక సర్పంచ్ మరియు ఎంపీటీసీలు నిర్ణీత సమ యానికి హాజరుకాలేదని పేర్కొ న్నారు. వారి కోసం ఎమ్మెల్యే సుమారు 30 నిమిషాల పాటు సచివాలయం వద్ద వేచి ఉన్న ప్పటికీ వారు రాకపోవడంతో షెడ్యూల్ ప్రకారం స్వర్ణ సచి వాలయాన్ని ప్రారంభించారని వివరించారు.ఇలాంటి పరిస్థి తుల్లో తమను పిలవలేదని, తమను లేకుండా కార్యక్రమం నిర్వహించారని సిపిఎం పార్టీ నాయకులు ఆరోపణలు చేయడం వారి వ్యక్తిత్వానికి తగదని అన్నారు. ఈ విషయంలో సిపిఎం పార్టీ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా, కార్యక్రమ సమ యంలో సిపిఎం పార్టీ నాయకులు ఎమ్మెల్యేకి కొన్ని దరఖా స్తులు అందజేయగా, వాటిని స్వీకరించి పరిశీలించి సమాధా నం చెప్పారని తెలిపారు. అలాంటి ఎమ్మెల్యేని "పారిపోతున్న ఎమ్మెల్యే" అంటూ వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఎమ్మెల్యేని అగౌరవపరిచే విధంగా భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయరాదని హెచ్చరించారు.ఎమ్మెల్యే శిరీష దేవిని అవమానించే ప్రయత్నాలు చేస్తే తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.ఈ తరహా వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పోడియం అప్పారావు తెలిపారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**గుంతకల్లు జనవరి 23 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్? జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో టిఎన?స?ఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్? కట్? చేసి నారా లోకేష్? జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మెయిన్? రోడ్? లో ఉన్న ఎన్టీఆర్? విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్? ఎమ్మెల్యే జిందాబాద్? అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గమ్మునూరు నారాయణస్వామి మాట్లా డుతూ యువనేత మంత్రి నారా లోకేష్ 2019 నుండి 24 వరకు తెలుగుదేశం పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కార్యక ర్తలకు అండగా నిలిచి, ఒక పాదయాత్రతో పార్టీకి పున ప్రాణం పోసి 23 స్థానాల నుంచి 164 స్థానాలతో కూటమి పార్టీ ఘన విజయం సాధించిందని, విద్యా ఐటీ శాఖ మంత్రిగా ఎన్నడూ లేని విధంగా గొప్ప సంస్కరణలు తీసుకొచ్చారు. హైస్కూల్ వరకే పరిమితం ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియ ట్ వరకు నాణ్యమైన సన్న బియ్యంతో శ్రీ డొక్కా సీతమ్మ పేరు మీద మధ్యాహ్న భోజనా న్ని అమలు చేశారు, ఎంత మంది పిల్లలు ఉన్నా అంత మందికి తల్లికి వందనం వర్తింపజేశారు.మంత్రిగా అహర్నిశలు శ్రమించి లక్షల కోట్ల రూపాయల తో పెట్టు బడేలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యో గాలు కల్పిస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పన లక్ష్యంగా శ్రమిస్తున్నారు. రాబోయే రోజు ల్లో మన రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ ఇది నా ఒక్క మాట కాదు రాష్ట్రం మొత్తంలో ఉన్న నాయ కులు మరియు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మనసులో మాట. గత 40 సంవత్సరాలుగా ఎన్నడూ గెలవని మంగళగిరి నియోజ కవర్గాన్ని ఎంచుకుని 90000 మెజారిటీతో గెలుపొందిన నాయకుడు నారా లోకేష్ అని, ముందు ముందు మరిన్ని గొప్ప గొప్ప విజయాలు సాధిం చి ఉన్నత శిఖరాలు అధిరో హించాలని మనసారా కోరు కుంటూ,రాష్ట్ర భవిష్యత్తు, రాజకీయ భవిష్యత్తు అయిన నారా లోకేష్ కి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు.... అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టిఎన?స?ఫ్ సంఘం నాయకులు,అభిమా న సంఘం నాయకులు, బాల కృష్ణ అభిమాన సంఘం నాయకులు కార్యకర్తలు టిడిపి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలకొల్లు పరిసర ప్రాంతాల ప్రజలకు రైల్వే సౌకర్యాలు మెరుగుపర్చాలి.

## సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్ వినతి.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 23.** పాలకొల్లు పరిసర ప్రాంతాల ప్రజలకు రైల్వే ప్రయాణ సౌకర్యాలు మెరుగుపర్చాలని బిజెపి సీనియర్ నాయకులు సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్ విజయవాడ రైల్వే డివిజన్ లో జరిగిన 134వ డి ఆర్ యు సి సి మీటింగు నందు రైల్వే అధికారులకు విన్నవించారు.పాత ట్రైన్లు పునరుద్ధరణ, వీక్లీ స్పెషల్ ట్రైన్ లను ప్రతిరోజు నడపడం, కొత్తగా కొన్ని ఊర్లకు ట్రైన్లు వెయ్యడం తో పాటు పాలకొల్లు స్టేషన్ లోని సౌకర్యాలు మెరుగుపర్చాలని కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన పాలకొల్లు, పరిసర గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు, భక్తులు, సీనియర్ సిటిజన్స్, అన్ని వ్యాపార సంస్థలు ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున మెమోరండం ఇవ్వడం జరిగినది. ఈ విషయాలన్నీ కేంద్ర మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస్ వర్మ గారితో చర్చించడం జరిగినదని ఆయన కేంద్ర రైల్వే మంత్రి గారితో మాట్లాడి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించడం జరిగిందని ఈ సందర్భంగా కుమార్ తెలియజేశారు. నరసాపురం నుండి కాశి మరియు అహ్మదాబాద్ లకు కొత్త ట్రైన్లు వేయాల నిపూర్వం ఉన్న నరసాపురం నుండి విశాఖపట్నం, భీమవరం నుండి రాజమండ్రి ట్రైన్ లను తిరిగి పునరుద్ధరించాల నినర్సాపురం నుండి బెంగళూరు, తిరువన్ మలై కు ప్రస్తుతం ఉన్న వీక్లీ స్పెషల్ ట్రైన్ లను ప్రతిరోజు నడిచేలా రెగ్యులరైజేషన్ చేయాలనివీరవాసరం, మించిలి, అత్తిలి రైల్వే స్టేషన్లలో అన్ని రైల్లు ఆగేలా చర్యలు తీసుకోవాలనిపాలకొల్లు-భీమవరం రైల్వే గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి పనులను త్వరగా మొదలు పెట్టాలనిభద్రత దృష్ట్యా పాలకొల్లు రైల్వే స్టేషన్ లో ఆర్పీఎఫ్ సిబ్బందిని పెంచాలనిపెనుగొండ, మార్టేరు, కవిటం, జున్నూరు, ఆచంట, పెనుమదం ప్రయాణీకుల సౌకర్యార్థము అదనముగా ఈశాన్య ప్రవేశం మరియు నిష్క్రమణ ద్వారమును ఏర్పాటు చేయాల నిక్లీనింగ్, వాటర్ ఫిల్లింగ్ మరియు ట్రైన్లలో మెయిం టైన్స్ కోసము అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, క్లీనింగ్ మెటీరియల్, ప్రయాణికులకు ఇచ్చే బెడ్ సీట్లు దుర్వినియోగం కాకుండా చూడాలనిపార్కింగ్, షెల్టర్ సౌకర్యాలు పెంచాలని రేటు బోర్డులు, కంప్లైంట్ కాంటాక్ట్ డీటెయిల్స్ బోర్డులు ఏర్పాటు చేయాలని తదితర అంశాలను కుమార్ నర్సాపురం డి ఆర్ యు సి సి మెంబర్ పెద్దిరాజు తో కలిసి విజయవాడ డి అర్ ఎం తో చర్చించి వినతి పత్రం అందచేశారు.. నర్సాపురం నుండి చెన్నైకు నూతనముగా వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు సౌకర్యం కల్పించినందుకు కేంద్రమంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మ, విజయవాడ రైల్వే డివిజన్ జిఎం, డిఆర?ం తదితర రైల్వే అధికారులకు జక్కంపూడి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.




# రోడ్డు నియమాలు పాటిస్తేనే ప్రమాదాలకు చెక్

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో ఎంపీ--ఎమ్మెల్యే పాదయాత్ర

**బాపట్ల జనవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం మానవ తప్పిదాలే కారణమని, ప్రతి వాహనదారుడు రహదారి నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రాణ నష్టం తగ్గుతుందని బాపట్ల పార్ల మెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ హైస్కూల్ నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన అవగాహన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ కూడా పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై సందేశం అందించారు.ఈ సందర్భంగా ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, అనుకోకుండా జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ముఖ్యంగా విద్యార్థులు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణాలని హెచ్చరించారు.శాసనసభ్యులు నరేంద్ర వర్మ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రమాదాల్లో హెడ్ ఇంజురీస్ కారణంగా యువత ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. హెల్మెట్ ధరించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా, పోలీస్ శాఖలకు సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రాణాంతకమని తెలిపారు. రోడ్డు నియమాల ఉల్లంఘన వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమం చివర్లో విద్యార్థులతో ఎంపీ రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జి. గంగాధర్ గౌడ్, జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె. పరం ధామ రెడ్డి, డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు డిబివి రంగారావు, ఎన్ ప్రసన్నకుమారి,ఆర్.టి.సి ఆర్.ఎం.సి.హెచ్. విమల,టౌన్ సీఐ రాంబాబు, రవాణా శాఖ అధికారులు,సిబ్బంది అలాగే బాపట్ల ఇంజనీరింగ్ కళా శాల, అగ్రికల్చరల్ కళాశాలవిద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నా రు.




# నారా లోకేష్ మన భవిష్యత్ నాయకుడు..

ఎమ్మెల్యే అమిలినేని.
కళ్యాణదుర్గం ప్రజల తరుపున జన్మదిన శుభాకాంక్షలు.ఎమ్మెల్యే
ఆయన అడుగుజాడల్లో నడవడం మన అదృష్టం.
నేడు రాష్ట్రంలో పెట్టుబడులు తేవడంలో ఒక చరిత్ర సృష్టిస్తున్న నారా లోకేష్.
ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం నాటికి ప్రతి ఇంటిపై కూటమి జెండా ఎగరాలి...ఎమ్మెల్యే అమిలినేని.

**కళ్యాణదుర్గం : జనవరి 23,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం పట్టణం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో పెద్ద ఎత్తున తరలివచ్చిన నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు,చైర్మన్లు,మండల పార్టీ అధ్యక్షులు,పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తల సమక్షంలో భారీ ఎత్తున ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మానవ వనరుల అభివృద్ధి,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్,రియల్ టైం గవర్నెన్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ మన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో దేశాన్ని, రాష్ట్రాన్ని శాశించే నాయకుడు,మొన్న జరిగిన బీహార్ ఎన్నికల్లో తన వాక్పటిమత ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడానికి ఒక ముఖ్య కారకుడు మన యువ నాయకుడు నారా లోకేష్ గారు.నాడు రాజకీయాలలో అడుగుపెట్టిన ఆయనను అవహేళన చేసి,అవమాన పరిచారు.వాటన్నింటిని దిగమింగి తనను తాను నిరూపించుకుంటూ భవిష్యత్ నాయకుడిగా ఎదిగారు.నేడు దేశంలో ఎక్కడా లేని విధంగా కార్యకర్తలను గుర్తించి వారికి అండగా నిలబడి ఇన్సూరెన్స్ ను తీసుకువచ్చారు.ఏ సమావేశంలో అయిన ఒకటే చెబుతారు కార్యకర్తలు నాయకులకు అండగా ఉండాలి,వారికి పార్టీ అండగా ఉంటుంది అని,నిన్న ఎంపీ విజయసాయి రెడ్డి మీడియా ముఖంగా కూటమి ప్రభుత్వం ఉన్నంత వరకు వైసీపీ ప్రభుత్వం రాదు అని,జగన్ కోటరీకి లిక్కర్ స్కామ్ కు సంబందం ఉందని తెలిపారు అంటే ఇక వైసీపీ భవిష్యత్ శూన్యం అని,ఇక నేను మొదట కళ్యాణదుర్గం వచ్చినప్పుడు ఒక్కొక్కరు ఒక్కో మాట ఒకరు దేరా బాబా అన్నారు ఇక్కొక్కరు ఇంకో ంకంగా మాట్లాడారు నేను పక్కనే ఉండే ఒక రైతు కుటుంబం మాది,నారా లోకేష్ గారు మాట ఇచ్చారు బీటీపీ పూర్తి చేస్తామని చెప్పారు.కళ్యాణదుర్గం ప్రాంతంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ 20 కోట్లతో రాబోతోంది,ఇప్పటికే కుందుర్పి, కళ్యాణదుర్గం రూరల్ లో రెండు కోల్డ్ స్టోరేజీలు నిర్మాణం కానున్నాయని తద్వారా రైతులకు గిట్టుబాటు ధర వచ్చినప్పుడు పంట ఉత్పత్తులు అమ్ముకునే వీలు ఉంటుందన్నారు. విద్యా శాఖ మంత్రిగా ప్రతి పాఠశాలలో మెరుగైన వసతులతో నేడు విద్యార్థులు సంతోషంగ చదువుకుంటున్నారు అంటే అది నారా లోకేష్ గారి చొరవే అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి జన్మదినం ఏప్రిల్ 20 తేదీన ప్రతి ఇంటి మీద కూటమి జండా ఎగురవేసి మన నిబద్ధత చాటుకోవాలన్నారు.ప్రతి గ్రామానికి రోడ్లు వేసి రైతులకు,ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం.రాబోవు రోజుల్లో అభివృద్దే మన అజెండాగా పనిచేద్దామని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.




# స్వర్ణభారతిలో సరస్వతి పూజ చిన్నారులకు అక్షరాభ్యాసం

**తాళ్లపూడి, జనవరి 23 ,ప్రజాజ్యోతి న్యూస్ :** ధర్మవరం గ్రామంలో గల స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా స్కూల్ డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు, ప్రిన్సిపల్ పద్మ చేతుల మీదుగా శుక్రవారం సరస్వతి పూజ మరియు అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం ఆయన చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన తల్లిదండ్రులు వారి చిన్నారులతో సరస్వతీదేవి పూజ మరియు అక్షరాభ్యాసం చేయించారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం లో పాల్గొన్న చిన్నారులకు యాజమాన్యం ఉచితంగా పలక, బలపం, పుస్తకం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి ఎంఈఓ నెహ్రూ సరస్వతీ పూజలో పాల్గొని వారి మనవడు చెరుకూరి గౌతమ్ కృష్ణ చే అక్షరాభ్యాసం చేయించారు. ఈకార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రుల అందరికీ కరస్పాండెంట్ రామకృష్ణ రాజు ధన్యవాదాలు తెలియజేశారు






# నాగిడి నాగేశ్వరావు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన మాజీ జెడ్పిటిసి మరియు మత్స్యకార శాఖ కార్పొరేషన్ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు యువత తదితరులు పాల్గొన్నారు

# ముమ్మరంగా స్మశాన వాటిక పనులు



**కాట్రేనికోన జనవరి : ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన పంచాయితీ పరిధిలోని వేట్ల పాలెం, బూలవారిపేట, జిల్లెల్లవారి పేట, అడవిపేట గ్రామాలకు చెందిన స్మశాన వాటికలో తుప్పల తొలగించే పనులు సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా చేస్తున్నారు. నాలుగు గ్రామాలకు చెందిన ప్రజలు వాడుకునే ఈ స్మశాన వాటిక ను ఆయా గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు పనులు చేస్తున్నట్లుసర్పంచ్ తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు దీనిని ఉపయోగించు కోవడం జరుగుతుంది సుమారు 20 సంవత్సరాలనుండి ఈ స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల పెద్దలు, ప్రజలు సర్పంచ్ సుధాకర్ ద్రుష్టి కి తీసుకు రావడం తో అయన ఆదేశాలు మేరకు సెక్రటరీ జే వి వి సత్యనారాయణ పర్యవేక్షణ లో జే సి బి సాయం తో పనులు చేస్తున్నారు. ఇప్పటికే ఓల్డ్ అయినా పురం డ్రైన్ గట్టున ఉన్న బి సి, ఎస్సీ స్మశాన వాటిక, రామస్వామి తోట స్మశాన వాటికలను కొంత వరకూ అభివృద్ధి చేశారు. ప్రస్తుతం వేట్ల పాలెం సమీపంలో ఉన్న స్మశాన వాటిక పనులు ముమ్మరం గా చేస్తున్నారు.పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని స్మశాన వాటికలను స్థానిక అవసరాలు మేరకు అన్నింటిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా రామాంజనేయులు బాధ్యతలు



**బాపట్ల జనవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా గోగినేని రామాంజనేయులు శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ ఐపీఎస్?ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీకి మొక్కను అందజేశారు.గతంలో బాపట్ల డీఎస్పీగా విధులు నిర్వహించిన గోగినేని రామాంజనేయులు ఇటీవల అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో ఆయనను బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పరిపాలనా విభాగాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రామాంజనేయులు తెలిపారు.

# లబ్ధిదారులకు ఎల్.ఓ.సి లను అందచేసిన చేసిన ఎమ్మెల్యే వసంత...!!!




**జి.కొండూరు:(జనవరి 23,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ శుక్రవారం మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని కార్యాలయంలో సీఎం ఆరఫ్ నుంచి మంజూరైన రియంబర్స్మెంట్ చెక్కులతో పాటు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను, సీఎం సందేశ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి తాజాగా రూ.29.26 లక్షల ఆర్థిక సహాయం 43 మంది మంజూరైనట్లు తెలిపారు.అలాగే 30 మందికి రూ.9,23,564 ల రీయంబర్స్మెంట్ చెక్కులు మంజూరు కాగా, 13 మందికి రూ.20,02,578లు లెటర్ ఆఫ్ క్రెడిట్ రూపంలో మంజూరైందన్నారు. అలాగే వారి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

### వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ.



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 23.:** డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని 3 లక్షలు నుంచి 10 లక్షలకు పెంచి ఆమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని చంద్రబాబు ఇంతవరకు నేరవేర్చలేదని మహిళలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇకనైనా నెరవేర్చాలని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమా మహేశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు మోసపూరితమైన హామీలు ఇచ్చి అదికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా సున్న వడ్డీ పథకం హామీని ఇంతవరకు ఆమలు పర్చక పోవడం మహిళలను చంద్రబాబు నాయుడు గారు మోసం చేసినట్లేనని ఆయన అన్నారు.మహిళలకు ఆడబిడ్డ నిది పథకంలో18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు నెలకు రూ.1500 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయ బడుతుందని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారని అదికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా చంద్రబాబు నాయుడు ఈ ఆడబిడ్డ పథకం ఇవ్వలేదని ఆయన అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీల లో సున్నా వడ్డీ, ఆడబిడ్డ పథకం తక్షణం అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వైయస్సార్ కాంగ్రెసు పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# 14 వార్డులో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు జనవరి 23 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు టిడిపి మండల ఇంచార్జి నారాయణ స్వామి ఆదేశాల మేరకు పట్టణంలోని 14వ వార్డ్ నందు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా 14వ వార్డ్ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్య క్రమంలో 14వ వార్డ్ తెలుగు దేశం పార్టీ నాయకులు రవి,91బూత్ ఇంచార్జి మాచెర్ల యశ్వంత్, జయచంద్ర, విద్య కమిటీ చైర్మన్ వినోద్,కిరణ్, పృథ్వీ మరియు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమం



**డోన్ ప్రజాజ్యోతి :** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ అక్షర పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమస్త మానవాళికి విద్యాబుద్ధిని ప్రసాదించే సరస్వతి దేవి దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలి. అక్షరాభ్యాసం అనేది పిల్లల విద్యారంగానికి సూచికగా జరిపే ఒక సాంప్రదాయ హిందూ వేడుక సాధారణంగా 3 లేదా 5 ఏళ్ల వయసులో వసంత పంచమి విజయదశమి లేదా సరస్వతి పూజ రోజున బియ్యం పళ్లెం లో గురువు లేదా తల్లిదండ్రుల సమక్షం లో పిల్లలచే మొదటి అక్షరాలు దిద్దించడం ఈ మహోత్సవ ప్రత్యేకత. విగ్నేశ్వర పూజ అనంతరం, జ్ఞాన దేవత అయిన సరస్వతి దేవికి పూజ చేసి, బిడ్డ చేత తెల్లటి బియ్యం పే పలకపై పలకపొడితో ఓంకారము ఓం నమ: శివాయ లేదా హరి : శ్రీ గణపతయే నమ : వంటి అక్షరాలు నిధిస్తారు. వసంత పంచమి రోజున సరస్వతి జయంతి కావడంతో ఆరోజును అక్షరాభ్యాసానికి అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ సంస్కారం పిల్లలకు విద్యాబుద్ధులు, ఏకాగ్రత, మరియు జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని నమ్ముతారు. చిన్నపిల్లలను తండ్రి లేదా మామ ఒడిలో కూర్చోబెట్టి ఈ ప్రక్రియను నిర్వహిస్తారు. ఏం మోసం పిల్లల జీవితంలో అక్షర జ్ఞానాన్ని శ్రీకారం చుట్టే ఒక మహత్తరమైన ఘట్టం అని పాఠశాల కరస్పెండెంట్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బి. రామాంజనేయులు, బి. రఘు రాముల, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు,

# మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 23 :** మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో యువతి, యువకుల కోసం మెగా జాబ్ మేళా కార్యక్రమం ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఏర్పాటు చేయడం జరిగింది.ప్రముఖ సంస్థ టాటా ఎలక్ట్రానిక్స్ స్కేలిన్ వర్క్స్ భాగస్వామ్యంతో ఆళ్లగడ్డలో 2000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా ఇందులో భాగంగా 250 మంది సెలెక్ట్ అవడం జరిగింది అని, సెలెక్ట్ అయిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తూ, ఇది ఒక మంచి అవకాశం అని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపా రు.అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ఎలక్షన్ల ప్రచారంలో భాగంగా మంత్రి నారా లోకేష్ అన్న ఆళ్లగడ్డలో పాదయాత్ర చేసినప్పుడు కచ్చితంగా ఆళ్లగడ్డను అ భివృద్ధి చేస్తానని నాకు తెలపడం జరిగిందని, ఆయన చెప్పిన మాట ప్రకారమే నేను ఆళ్లగడ్డ నిరుద్యోగ యువతీ యువకులకు 5000 ఉద్యోగాలు ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ఆళ్లగడ్డలో నిరుద్యోగ యువతీ యువకులు ఎవరూ లేకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ఆళ్లగడ్డకు ఇంకా మరెన్నో పరిశ్రమలు తీసుకొని వస్తానని, మంత్రి నారా లోకేష్ అన్న మనకు ఎంతో అండగా ఉండి ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎంతగానో దోదపడుతున్న మంత్రి నారా లోకేష్ కి ఆళ్లగడ్డ ప్రజలు మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరపున ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

### . మెగా ఉచిత వైద్య శిబిరం ద్వారా వైద్య సేవలు



**తాళ్లపూడి,జనవరి23,ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, కొవ్వూరమ్మ తల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు జరిపించిన అనంతరం తాళ్లపూడి మండలం మలకపల్లిలో గ్రామంలో ఉన్న ఫంక్షన్ హాల్ నందు ఎన్టీఆర్ ట్రస్ట్ మరియు మలకపల్లి విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నియోజకవర్గ నాయకులతో కలిసి భారీ కేక్ ను కట్ చేసిన ఆంధ్ర షుగర్స్ ఎండి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల అచ్చిబాబు మరియు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవంతుడు లోకేష్ కు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించి ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ఇవ్వాలనిఆకాంక్షించారు. ఈమెడికల్ క్యాంపులో క్యాన్సర్, బీపీ, షుగర్, కంటి, ఎక్స్ రే వంటి పలు పరీక్షలు దాదాపు 750 మంది వైద్య సేవలు వినియోగించుకున్నట్లు ట్రస్ట్ సభ్యులు మరియు నిర్వాహకులు తెలిపారు.వ్యాధులకు వైద్య పరీక్షల అనంతరం అవసరమైన మందులు, కళ్ళజోళ్ళు ఎంవిడి ట్రస్ట్ తరపున ఉచితంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యు లు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమని రామ కృష్ణ,కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తది తరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మంత్రి లోకేష్ జన్మదిన వేడుకల్లోపాల్గొన్న ఎమ్మెల్యే వసంత....!!







**జి.కొండూరు:(జనవరి 23,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శనివారం ఏపీ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ...అన్న ఎన్టీఆర్ ఆశయాలు పుణికి పుచ్చుకుని, దార్శనికులు సీఎం చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తూ ఏపీ సమగ్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న తెలుగు ప్రజల ఆశాదీపం మంత్రి నారా లోకేష్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఆకాంక్షించారు.యువగళం పాదయాత్రతో ప్రభంజనం సృష్టించి, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న మంత్రి లోకేష్ వారి సమస్యల పరిష్కార దిశగా పాలనలో నూతన సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పయనింప చేయటంతో పాటు, తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిది ద్దుతున్నారని అన్నారు.విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి అని భా వించి, పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు విద్యాశాఖలో ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యను పేదలకు చేర్చారన్నారు.అలాగే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చి ఇక్కడ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నారన్నారు. దక్షిణ భారతదేశంలోనే సమర్థవంతమైన నాయకునిగా లోకేష్ ప్రసి ద్ధి ఎమ్మెల్యే వసంత తెలిపారు. అనంతరం కొండపల్లి మున్సి పాలిటీలోని హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గా వద్ద మంత్రి నారా లోకేష్ గజన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నేతలు, తదిత రులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంలో 36 మందిని కాపాడిన వీరులను సత్కరించిన ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్




**శిరివెళ్ళ జనవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మెట్ట మెట్ట వద్ద ఇటీవల జరిగిన ఏ ఆర్ బీసీవీఆర్ ట్రావెల్స్ బస్సు ప్రమాదం సమయంలో అప్రమత్తత, సాహసం, మానవత్వాన్ని ప్రదర్శించి 36 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన సిర్వెల్ గ్రామానికి చెందిన షేక్ మెహరాజ్ మరియు అతని మేనల్లుడు షేక్ సమీర్ (ఏపీ మోడల్ స్కూల్, సిర్వెల్ విద్యార్థి)లనుఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్(ఆల్ మేవా ఏపీ)-- నంద్యాల జిల్లా, సిర్వెల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ప్రమాద సమయంలో బస్సు అద్దాలను పగలగొట్టి లోపల చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసి వారి ప్రాణాలను రక్షించిన ఈ ఇద్దరి ధైర్యసాహసాలను గుర్తించి,

షేక్ మెహరాజ్?కు రూ.10,000/-

షేక్ సమీర్?కు రూ.5,000/-

నగదు బహుమతులతో పాటు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సత్కార కార్యక్రమం సిర్వెల్ మెట్టలోని ఆర్ కే ఆటో మొబైల్స్ ప్రాంగణంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆల్ మేవా ఏపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ, మానవ సేవే మహత్తరమైన సేవ అని, ఇలాంటి ధైర్యసాహసాలు సమాజానికి ఆదర్శమని తెలిపారు. యువత ఈ వీరుల స్ఫూర్తితో సేవా భావాన్ని పెంపొందించు కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆల్ మేవా ఏపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు డీఎస్ నూరుల్లా సిరివెళ్ల శాఖ ఉపాధ్యక్షులు కే అహ్మద్ హుస్సేన్ గారు, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ హుస్సేన్ , డి.రవూఫ్ గౌస్ , సిరివెళ్ల అబిద్ , సిరివెళ్ల ఖాజీ సాహెబ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ అతర్ నిజాం గారు, సిరివెళ్ల గ్రామం సామాజిక కార్యకర్తలు టీఎస్ హక్కానీ , అత్తర్ సిద్దిక్, షేక్ అక్బర్ బాషా , మరియు పెద్ద సంఖ్యలో సిరివెళ్ల గ్రామ యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మడకశిరలో 10 వేల ఇళ్ల పట్టాల పంపిణీ

### ఎంఎస్ రాజు నాయకత్వంలో చారిత్రాత్మక కార్యక్రమం

### పట్టాల పండుగకు ప్రజల హర్షధ్వానాలు




**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 23: మడకశిర ఇంచార్జ్ :** తెలుగుదేశం పార్టీ యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని మడకశిర పట్టణంలో చారిత్రాత్మకంగా 10 వేల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా అధ్యక్షులు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాస్ మూర్తి, స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, హిందూపురం ఎంపీ పార్థసారథి, సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, సినీ నటుడు శివ బాలాజీ హాజరయ్యారు.ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ, “ఇది మడకశిర చరిత్రలో ఎన్నడూ లేని ఘనత. గత ప్రభుత్వాల మాదిరిగా లంచాలు కాకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా పట్టాలు మంజూరు చేయడం జరిగింది. మడకశిర అభివృద్ధికి పరిశ్రమలు, సాగునీరు, గార్మెంట్స్, సోలార్ హబ్, డిఫెన్స్ పరిశ్రమల ద్వారా వేలాది ఉద్యోగాలు కల్పించాం” అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ బాబుల ఆశయాలను నెరవేర్చేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ, “2018లో ఇదే వేదికపై లోకేష్ బాబు పాల్గొన్న సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, శుక్రవారం వారి పుట్టినరోజున పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వడం గర్వకారణం. అభివృద్ధి కొనసాగాలంటే కూటమి ప్రభుత్వానికి మద్దతు అవసరం” అని అన్నారు.పట్టాభి మాట్లాడుతూ, “వైసీపీ హయాంలో ఎదురైన కష్టాల మధ్య కూడా పార్టీకి నిబద్ధంగా పనిచేశాం. ఇప్పుడు మడకశిరలో రెండోసారి రావడం, ఇంత పెద్ద కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం గర్వకరం. గొల్ల హట్టీలకు అవసరమైన వసతులు మంజూరు చేస్తాం” అని హామీ ఇచ్చారు.కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, “ఇది మడకశిరకు మూడోసారి రావడం. రెవెన్యూ సిబ్బంది కృషితో అద్భుతంగా కార్యక్రమం జరిగింది. సోలార్ పలకలు అందరికీ ఉపయోగపడాలి” అని సూచించారు.సినీ నటుడు శివ బాలాజీ మాట్లాడుతూ, “డిఫెన్స్ పరిశ్రమ మడకశిరకు రావడం గొప్ప విషయం. ఇది భద్రత, పెట్టుబడులు, ఉద్యోగాలు, భూముల విలువ పెరుగుదలకు దోహద పడుతుంది” అని అభిప్రాయపడ్డారు.ఎంపీపీ పార్థసారథి మాట్లాడుతూ, “మడకశిరకు గతంలోనే అత్యధిక నిధులు కేటాయించాం. అంబేద్కర్ భవన్, అమరాపురం బస్టాండ్?కు నిధులు మంజూరు చేశాం. అభివృద్ధి కొనసాగుతుంది” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడంతో పాటు మెప్మా ద్వారా చిరు వ్యాపారులకు రుణాల చెక్కులు, రూఫ్ సోలార్ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, అధికారులు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేతాజీ స్ఫూర్తితో కడప ఉక్కు సాధన కోసం యువత విద్యార్థులు ఉద్యమించాలి

డివైఎఫ్ఐకడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.

**బద్వేల్ జనవరి 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో విద్యార్థులు యువత కడప ఉక్కు కోసం పోరాడుదామని అలాగే జాబ్ క్యాలెండర్ కోసం పోరాటాలు సాగిద్దామని డివైఎఫ? కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పిలుపునిచ్చారు. శుక్రవారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బద్వేల్ పట్టణంలో డివైఎఫ? పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ? కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... దేశం కోసం వీరోచిత పోరాటాలు సాగించి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడు సుభాష్ చంద్రబోస్ అని ఆయన కొనియాడారు నాడు స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలకు యువతకు మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నీకు స్వాతంత్రం ఇస్తామని పిడికిలి బిగించి దేశ ప్రజలను స్వతంత్ర పోరాటంలో నడిపించిన ధీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఆయన అన్నారు ఆజాద్ హిందుహో?జ్ ఏర్పాటుచేసి బ్రిటిష్ సామ్రాజ్య సైన్యంలోనే పోరాటం సాగించి ప్రతి దేశ పౌరుడిని సైనికుడిగా దిద్ది పోరాటానికి సిద్ధం చేసిన ధైర్యశాలి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు జననం తేదీ తప్ప మరణం తేదీ లేని మహా యోధుడు నేతాజీ అన్నారు ఆయన స్ఫూర్తితో విభజన హామీ అయిన కడప ఉక్కు కోసం పోరాటానికి యువత సిద్ధం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు గడిచిన ఇన్ని సంవత్సరాలలో ముఖ్యమంత్రులు మారారు ప్రభుత్వాలు మారాయి తప్ప ఉక్కు పరిశ్రమ ముందుకు సాగలేదని అన్నారు రాబోవు పార్లమెంట్ సమావేశాల్లో అయినా కడప ఉక్కు కోసం అధికార ప్రతిపక్ష పార్టీలు ఎంపీల నిధులు రాబట్టాలని అన్నారు అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న జాబ్ క్యాలెండర్ లేదన్నారు రాష్ట్రంలో ఖాళీ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టాలని లేకుంటే నిరుద్యోగ యువతను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ పట్టణ నాయకులు ఎస్ ప్రవీణ్ కుమార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# దావోస్ పర్యటనను ముగించుకుని వచ్చిన ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వసంత..!!!



**జి.కొండూరు:(జనవరి 23,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మైలవరం నియోజవర్గ ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ దావోస్ పర్యటనను ముగించుకుని వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉండవల్లిలోని తన నివాసానికి వచ్చిన సందర్భంగా మంత్రులు, సహచర శాసనసభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని కలిసి దావోస్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు.

# తెదేపా శ్రేణులు సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు జనవరి 23 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ఐటి, విద్య శాఖ మాత్యులు,తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి,నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భం గా గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జితేంద్ర గౌడ్ తన క్యాంపు కార్యాలయం నందు యువనేతలు పవన్ గౌడ్, అనిల్ గౌడ్ టిడిపి శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపు కోవడం జరిగింది.ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతు రాబోయే రోజుల్లో మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రానికి మరిన్ని మెరుగైన అవకాశా లు లభిస్తాయని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని మనసా రా ఆ భగవంతుడుని కోరుకుం టూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం పలువురు ముఖ్యనేతలు, తెలుగు మహిళ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**గోపవరం జనవరి 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేలు స్థానిక సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ఈరోజు వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యాధిదేవత అయిన శ్రీ సరస్వతి దేవి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ?సరస్వతీ పూజ.హోమం.వసంత పంచమి సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా హోమం మరియు శాంతి పూజలను నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, ధూప దీప నైవేద్యాలతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అందరికీ సద్బుద్ధి కలగాలని ఈ హోమం నిర్వహించారు.?అక్షరాభ్యాసం.ఈ శుభ ముహూర్తాన చిన్నారులకు 'అక్షరాభ్యాసం' కార్యక్రమం నిర్వహించారు. విద్యాభ్యాసాన్ని ప్రారంభించే చిన్న పిల్లల చేత పలకపై ఓంకారమును దిద్దించి, అక్షర లోకంలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు.?సాంస్కృతిక కార్యక్రమాలు. విద్యార్థులు సరస్వతీ స్తోత్రాలు మరియు భక్తి గీతాలను ఆలపించారు. వసంత పంచమి ప్రాముఖ్యతను, చదువు యొక్క విశిష్టతను ఉపాధ్యాయులు ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. స్కూల్ కరెస్పాండెంట్ మాట్లాడుతూవిద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడమే మా పాఠశాల ముఖ్య ఉద్దేశ్యం. అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులందరూ విద్యా రంగంలో రాణించాలని కోరుకుంటున్నాము.అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# యువ గళం రథసారధి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి జనవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** యువ గళం రథసారధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గ 43వ జన్మదినలి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ముందుగా గుత్తి పట్టణం ఆర్ అండ్ బి బంగ్లా నుంచి ఎన్టీఆర్ సర్కిల్ కు బైక్ ర్యాలీగా వెళ్లి లిస్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి అనంతరం అనంతపురం రోడ్ లో ఉండేటి తెలుగుదేశం పార్టీ ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీగా వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు కేక్ కటింగ్ చేసినా అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నటువంటి నారా లోకేష్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ యువ గళం రథసారథి శ్రీ నారా లోకేష్ అన్న గారికి ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు విద్యాశాఖ మంత్రి అయిన తర్వాత విద్యలో అనేక మార్పులు తీసుకురావడం జరిగినది గవర్నమెంట్ స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యాన్ని ప్రవేశపెట్టారు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐటీ శాఖ మంత్రి అయిన తర్వాత మన రాష్ట్రానికి విదేశాల నుంచి అనేక కంపెనీలను తీసుకురావడం మన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న నాయకుడు యువ కెరటం నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు నేను పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు



**డోన్ ప్రజాజ్యోతి :** పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ నాయకులు బొగ్గర నటరాజ్ మాట్లాడుతూ స్వాతంత్రం ఒకరు ఇచ్చేది కాదు మనం పోరాడి తెచ్చుకునేది, నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్రాన్ని ఇస్తాను అని ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి ఆంగ్లేయులకు నిద్ర లేకుండా చేసినటువంటి వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని దేశంలోని ప్రతి ఒక్క యువకుడు తనను స్ఫూర్తిగా తీసుకొని దేశభక్తిని పెంపొందించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు బండి కిరణ్, జిల్లా ఐటీ కన్వీనర్ వీరేష్ పట్టణ అధ్యక్షులు బద్రి సుధాకర్, మండల అధ్యక్షులు బొంకూరి రవికుమార్, పట్టణ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, శివ ప్రకాష్, ఆకుల ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ విజయ్, విజయ్ భాస్కర్తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపి మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



**గుత్తి జనవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణం వెంకట శివుడు యాదవ్ స్వగృహం నందు శ్రీ నారా లోకేష్ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ గారితోపాటు గుత్తి మండలం టీడీపీ నాయకులు హాజరు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూలోకేష్ సాగించిన యువగళం పాదయాత్ర ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనిలిచి పోయిందిరాష్ట్రాభివృద్ధికి పాదయాత్ర అనుభవాలు చాలా ఉపయోగపడుతున్నాయి. రాబోయే రోజుల్లో లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు వెళుతుందని, కార్యకర్తల సంక్షేమం కోసం లోకేష్ గారు చేసిన సేవలు కార్యకర్తలు మరచిపోరని తెలిపారుగతంలో పెట్టుబడుల కోసం దావోస్ సదస్సు వెళ్లకుండా ఎంతీఇజా నాయకులు అక్కడ చలి ఎక్కువగా ఉంటుందని కొంటి సాకులు చెప్పారు కానీ అదే మా నాయకుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 75 సంవత్సరాల వయసులో కూడా చలిని లెక్కచేయకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టబడుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు..అదే విధంగా తన పుట్టిన రోజున కూడా దావోస్ లో పర్యటిస్తూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు కోసం నిరంతరం కష్టపడుతున్న వ్యక్తి నారా లోకేష్ బాబు రాష్ట్ర విద్య రంగానికి , వ్యవసాయ రంగానికి ,పరిశ్రమలు రంగానికి ముఖ్యంగా యువత భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకున్న వెళుతున్న వ్యక్తి మన నారా లోకేష్ బాబు అని తెలపడం జరిగింది...గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వదిలి వెళ్ళిపోతే ఎన్డీఏ కూటమి ఏర్పడిన తర్వాత మన నారా లోకేష్ బాబు గారు అహర్నిశలు కష్టపడుతూ ఈ 18 నెలల్లో నే రాష్ట్రానికి అభివృధి బాటలు వేసారు ....ఈ కార్యక్రమంలో, గుత్తి మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరైనారు......

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజులు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన- ఆవుల వాసు

ప్రత్యేక పూజలు కేక్ కట్ చేసిన ఆవుల వాసు




**విడవలూరు జనవరి 23 ప్రజా జ్యోతి :** మండలంలోని శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో విద్యాశాఖ మంత్రి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే రామతీర్థం సెంటర్లో బాణాసంచా పేల్చి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆవుల వాసు మాట్లాడుతూ విద్యాశాఖ మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అలాగే రామతీర్థం సెంటర్లో కేక్ కట్ చేయడం జరిగిందని అలాగే ఇవ్వగలం పాదయాత్రలో ఎన్నో సమస్యలు విన్న నారా లోకేష్ అవన్నీ విని ఆ సమస్యలన్నీ తీరుస్తున్నాడని అభివృద్ధి చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కామాక్షి సమేత ఆలయ చైర్మన్ అత్తిరాల సురేష్, గోపి, శేఖర్, సురేష్, సుకుమార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దమ్ము ట్రాక్టర్ తిరగబడి యువకుడు మృతి



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం వేట్లపాలెం లో దమ్ము ట్రాక్టర్ తిరగబడి శుక్రవారం రాత్రి ఒక యువకుడు మరణించాడు. ఇదే గ్రామానికి చెందిన గుత్తుల వేణుగోపాలరావు( 42) దమ్ము చేస్తుండగా ట్రాక్టర్ తిరగబడడంతో కిందపడి చనిపోయాడు. స్థానికులు హుటా హుటిన అక్కడికి చేరుకుని ట్రాక్టర్నుతీశారు.అప్పటికే డ్రైవరు విగతజీవిగా మారినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాట్రేనికోన ఎస్సై అవినాష్ సిబ్బంది అక్కడికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. వేణుకు తల్లి ఉంది.తండ్రి గతంలో చనిపోయాడు.తల్లి అనారోగ్యంతో బాధపడుతుంది.వేణు మరణంతో ఆమె ఒంటరిగా మిగిలిపోయింది.

# అంగన్వాడీలకు అవగాహన సదస్సు



**జనవరి 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** అంగన్వాడీ పిడి రమాదేవి శుక్రవారం ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టుకు సంబంధించిన సమావేశం స్థానిక ఎన్జీవో హోం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రీ స్కూల్ పిల్లలకు మంచిగా అక్టివిటీస్ నేర్పించాలని, ఆర్ ఎల్ ఎం సిలబస్ ప్రకారం పిల్లలకు విద్య నేర్పాలని సూచించారు. అంగన్వాడీ లంతా బాల్యవివాహాలకి వ్యతిరేకంగా పనిచేయాలని వివరించారు. అనంతరం ఆమె బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేసేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# పైప్ లైన్ లీకేజ్ కి మరమ్మతులు చేయండి

– ఎమ్ పి జె డిమాండ్



**జనవరి 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు పట్టణం రాజీవ్ సర్కిల్ నందు మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో రాజీవ్ సర్కిల్ సమీపాన పైప్ లైన్ లీకేజీ వలన నీరు వృధాగా పోయి పెద్ద గొయ్యి ఏర్పడింది వెంటనే ప్రజా ప్రతినిధులు. అధికారులు వెంటనే స్పందించి పైప్ లైన్ లీకేజీని ముమ్మరతులు చేయాలని ప్రజలు మరియు మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో. ఎంపీజే రాయలసీమ ఇన్చార్జ్ ఎండి అయుబ్ ఖాన్. 14వ వార్డు కౌన్సిలర్ జిలాని భాష. ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా. కార్యదర్శి రఫీక్. సభ్యులు నాయబ్ రసూల్. ఫరాన్ తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమి తల స్నానం మంచి ఫలితాలు ఇస్తుంది.

జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ.



**ముత్తుకూరు, జనవరి 23( ప్రజా జ్యోతి) :** ఏడు తెల్ల జిల్లేడు ఆకులను శిరస్సుపై పెట్టుకుని సూర్యోదయానికి ముందు శ్లోకం చెబుతూ రథసప్తమి తల స్నానం చేయడం వల్ల మంచి ఫలితాలు కలుగుతాయని జ్యోతిష శిరోమణి డాక్టర్ జి వి బి మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన ప్రజా జ్యోతితో మాట్లాడారు. ఈనెల 25వ తేదీన ఆదివారం నాడు రథసప్తమి వస్తుందన్నారు. జనవరి 25న ఆదివారం నాడు రథసప్తమి రావడం విశేషమని తెలియజేశారు . మాఘ శుద్ధ సప్తమి రథసప్తమి అన్నారు. తెల్ల జిల్లేడు ఆకులు తలపై పెట్టుకుని సప్త సప్త మహాసప్త సప్త ద్వీపా వసుంధర, సప్తార్క పూర్ణ మాదాయ సప్తమీ రథసప్తమీ శ్లోకం పఠిస్తూ స్నానం చేయడం మూలంగా మంచి ఫలితాలు ఉంటాయని జ్యోతిష శిరోమణి తెలిపారు. ఆదిత్య హృదయం పారాయణం భక్తిశ్రద్ధలతో పఠిస్తూ సూర్యుడికి చిక్కుడు ఆకులలో గోధుమ రవ్వ కేసరిని నైవేద్యంగా సమర్పించాలన్నారు. ఆరోగ్య సమస్యలు, కోర్టు కేసులు, గుండె, కంటి సంబంధిత వ్యాధులు ఉన్నవారు ఆదిత్య హృదయ పారాయణం చేస్తే విశేష శుభ ఫలితాలు ఉంటాయని జ్యోతిష శిరోమణి పేర్కొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించిన డోన్ ఎమ్మెల్యే



**డోన్ ప్రజా జ్యోతి :** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని డోన్ పట్టణంలోని స్వీపర్స్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి, విద్యా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్న వయసులోనే విద్యపై ఆసక్తి పెంపొందించడం ద్వారా సమాజ భవిష్యత్తు మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రతి పిల్లవాడు చదువులో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు వేడుకలు



**బద్వేల్ జనవరి 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ పరిధిలోని ఎ.ఎ.వెంక టా పు రం గ్రామంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు, యువ నాయకుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు వేడుకలు టీడీపీ యువ నాయకులు, ఎన్ఆంఐ పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా 43 కేజీల భారీ కేక్?ను కట్ చేశారు. అనంతరం పాలకొండు రాజశేఖర్ రెడ్డి సతీమణి పాలకొండు లక్ష్మీదేవి చేతుల మీదుగా గ్రామంలోని 800 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు రాజారెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, కోటపాటి నరసింహులు, పరశురాముడు, మల్లెం కొండయ్య, కృష్ణారెడ్డి, కోటపాటి పెంచలయ్య, నరసింహులు, పిట్టు ప్రశాంత్, మదన నరసింహతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నారా లోకేష్?కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పండుగలా విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- విజయవాడలో కనక దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- యువనాయకత్వానికి నిదర్శనం నారా లోకేష్
- రాష్ట్ర అభివృద్ధికి అంకితమైన లోకేష్ ప్రజాసేవ
- ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- రాష్ట్ర బీసీ ,ఈడబల్యూఎస్ సంక్షేమం , చేనేత ,జౌళి శాఖా మంత్రి సవితమ్మ
- స్పష్టమైన విజన్ కలిగిన నాయకుడు నారాలోకేష్
- భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి బలమైన పునాది వేసేలా కార్యాచరణ
-ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలు విజయవాడలో పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ ,ఈడబల్యూఎస్ సంక్షేమం , చేనేత ,జౌళి శాఖా మంత్రి సవితమ్మ , ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు విజయవాడ కనక దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ నారా లోకేష్ యువతకు ఆశాజ్యోతి అని , రాజకీయంగా అనేక సవాళ్ల ,కష్ట సమయాలను ధైర్యంగా ఎదుర్కొన్న నాయకుడని ప్రశంసించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తిత్వం లోకేష్ ది అని తెలిపారు. ప్రత్యేకంగా యువతను చైతన్యవంతం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన యువగళం పాదయాత్ర ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తిత్వం ఆయనది తెలిపారు. ప్రత్యేకంగా యువతను చైతన్యవంతం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన యువగళం పాదయాత్ర ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. ఆ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి స్పష్టమైన దిశానిర్దేశం లభించిందని అన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచిందని పేర్కొన్నారు. రైతులు ,యువత ,మహిళలు ,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని విధాన రూపకల్పనలోకి తీసుకురావడం ఆయన నాయకత్వ లక్ష్యమని కొనియాడారు. నాగవంశం వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ నారా లోకేష్ విద్య , ఉపాధి ,పరిశ్రమలు , ఐటీ , మౌలిక సదుపాయాలు అభివృద్ధి పై స్పష్టమైన విజన్ తో పనిచేస్తున్నారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ,రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా మార్చడం ,పారిశ్రామిక వృద్ధికి దోహదపడే విధముగా విధానాలు రూపొందించడం ఆయన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి లోకేష్ బలమైన పునాదులు వేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దూరదృష్టి గల నేతగా నిలుస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గమ్మ గుడి బొర్రా గాంధీ , , శాలివాహన చైర్మన్ పేరేపి ఈశ్వర్ , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుగ్గలి లోఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**తుగ్గలి జనవరి 23 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన తుగ్గలి లోనే రాముల దేవాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్? జన్మదిన వేడుకలు ను టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మొదట రాముల దేవాలయంలో మంత్రి నారా లోకేష్ పేరుమీద మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, టిడిపి మండల ఉపాధ్యక్షులు కొట్టాల వెంకట్రామ చౌదరి తదితరులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూజలు చేశారు. అనంతరం మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు మాట్లాడుతూ తాత కీర్తిశేషులు నందమూరి తారక రామారావు తోపాటు తండ్రి గారైన సీఎం నారా చంద్రబాబు నాయుడు కు తగ్గ తనయుడుగా తనదైన శైలిలో పార్టీని నడుపుతూ పాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న మంత్రి నారా లోకేష్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా, పార్టీ నేతగా నారా లోకేశ్? చేసిన అభివృద్ధి పనులను, పార్టీ శ్రేణులకు భరోసాగా నిలిచిన రూ 5 లక్షల బీమా వంటి అంశాలను గూర్చి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టిడిపి నాయకులు బలరాముడు, అక్బర్, గిరిగేట్ల బోలా మల్లికార్జున, కోటేష్ గౌడు, సతీష్ చౌదరి, సంఘాల కృష్ణ, కొత్తూరు చంద్రమోహన్, డీలర్ తిమ్మప్ప, వల్లే వెంకటేష్, సోమశేఖర్ గౌడు, గిరిగేట్ల బోలా రంగస్వామి, బోలా రవి, తదితరులు పాల్గొన్నారు


# .ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు




నందవరం జనవరి 23(ప్రజా జ్యోతి ): ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కాశీంవలి ఆధ్వర్యంలో మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం మండల టీడీపీ నాయకులు మండల అధ్యక్షులు కాసిం వలి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పుష్పవతి,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, సహకార చైర్మన్ గోపాల్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు కేట్ కట్ చేసి,పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నందవరం మండల అధ్యక్షులు కాశీంవలి మాట్లాడుతూ ఎన్నో అవమానాలను, అవరోధాలను ఎదుర్కొని యువగళం పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారన్నారు. ఏపీలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు అనేక కంపెనీలను ఒప్పించి పరిశ్రమలను తీసుకురావడంలో లోకేష్ పాత్ర అభినందనీయమని అన్నారు. తాత స్వర్గీయ నందమూరి తారకరామారావు గారితో పాటు తండ్రి గారైన సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి తగ్గ తనయుడిగా తనదైన శైలిలో పార్టీని, పాలనను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న మంత్రి నారా లోకేష్ గారికి నందవరం మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నందవరం మండల పరిధిలో అన్ని గ్రామాల టీడీపీ నాయకులు సోమలగూడూరు శ్రీనివాస్ రెడ్డి, చంద్ర, కైరవాడి డీలర్ బజారి, పొనకలదిన్నె లోకనాథ్, సత్య రెడ్డి, హాల హరివి దావీదు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# జెవివి-ఐలూ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 25న 'భారత రాజ్యాంగం-సవాళ్ళు' పై జాతీయ సదస్సు

– ముఖ్య అతిథులుగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి!




**జనవరి 23 డాక్టర్ ప్రతాప్ రాజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలూ) సంయుక్తంగా ఈనెల జనవరి 25వ తేదీన విజయవాడలోని ఎం బి విజ్ఞాన కేంద్రం నందు 'భారత రాజ్యాంగం– సవాళ్లు'అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ తెలిపారు. తొలుత ఈ జాతీయ సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల మన రాజ్యాంగం ప్రజాస్వామ్యం,లౌకిక తత్వం, సామాజిక న్యాయం, సమాఖ్య విధానాలు మౌలిక అంశాలుగా కలిగివున్నదనీ,అభివృద్ధికర ఉన్నత సమాజ ఏర్పాటుకు మన రాజ్యాంగం ఎంతో కీలకమైనదని అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన ఈ సందర్భంలో 'భారత రాజ్యాంగం– సవాళ్లు' అనే అంశంపై జనవరి 25న నిర్వహిస్తున్న జాతీయ సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు. లాయర్లు,ఉపాధ్యాయులు, మేధావులు,విద్యావంతులు రాజ్యాంగ ప్రాధాన్యతను, గొప్పతనాన్ని సమాజంలోని అన్ని వర్గాలకు తెలియపరిచి, అవగాహన పెంపొందింపచేయాల్సిన అవసరం ఉందనీ అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరగనున్న ఈ సదస్సులో 'భారత రాజ్యాంగం–లౌకికవాదం' పై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్,'భారత రాజ్యాంగం–ప్రజాస్వామ్య హక్కులు' పై సుంకర రాజేంద్రప్రసాద్(ఐలూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు), 'భారత రాజ్యాంగం –ఫెడరలిజం' పై ప్రొఫెసర్ చక్కా బెనర్జీ(డీన్,విఐపి స్కూల్ ఆఫ్ లా), శాస్త్రీయ దృక్పథం–రాజ్యాంగం పై మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ఉపన్యసించనున్నారని తెలిపారు. జెవివి పట్టణ కార్యదర్శి నంగా రాజేష్ మాట్లాడుతూ ఈ సదస్సులో పాల్గొన్నవారికి సర్టిఫికెట్లు అందజేయబడతాయనీ, మరిన్ని వివరాలకు 8309965083, 9705333305 సంప్రదించాలని కోరారు.

# నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకల్లో బాపట్లలో టీడీపీ శ్రేణుల ఉత్సాహం



**బాపట్ల జనవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం బాపట్ల పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం ఫ్లైఓవర్ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో అపూర్వ ఉత్సాహాన్ని నింపింది.ఈ వేడుకలకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గం నలుమూలల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకులను ఎమ్మెల్యే స్వయంగా కట్ చేసి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, నారా లోకేష్ యువతకు స్ఫూర్తిగా నిలిచే నాయకుడని, విద్యా శాఖ మంత్రిగా రాష్ట్ర విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీని ఆధునిక రాజకీయాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్లడంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులంతా ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.వేడుకల సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో ప్రాంతాన్ని మారుమోగించారు. కేక్ కట్ కార్యక్రమం అనంతరం ఒకరినొకరు స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. జమ్ములపాలెం ఫ్లైఓవర్ పరిసర ప్రాంతం మొత్తం పసుపు జెండాలు, బ్యానర్లతో పండుగ వాతావరణాన్ని తలపించింది.అనంతరం బాపట్ల నియోజకవర్గం నలుమూలల నుంచి నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వేడుకలు పండుగ వాతావరణంలో సాగాయి.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ నాయకులు, పట్టణ అధ్యక్షులు, మండల నాయకులు, యువ నేతలు, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో జెవివి నాయకులు మురళీ గుప్త, దేవమణి, మధుసూదన్ రెడ్డి, ఉషారాణి, రవిబాబు, పద్మ పాల్గొన్నారు.

# తుగ్గలి లో సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్

**తుగ్గలి జనవరి 23 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి లోని స్థానిక సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఈరోజు వసంత పంచమి సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన చిన్నారులకు వేద పండితులచే అక్షరాభ్యాసం చేయించడం జరిగినది ఈ అక్షరాభ్యాస కార్యక్రమానికి 25 మంది చిన్నారులు రావడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్, మాట్లాడుతూ 20 సంవత్సరాలకి ఒకసారి లక్ష్మీ మాత పుట్టినరోజు ఇలాంటి వసంత పంచమి వస్తుందని అలాంటి రోజున మనం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుకుంటే లక్ష్మీ మాత అలాగే విద్య వంతరాలు అయినటువంటి సరస్వతి మాత నిండు మన ఇంటిలో కొలువుండుతుంది అని వచ్చిన తల్లిదండ్రులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు తెలియ జేయడం జరిగినది... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా చిప్పగిరి ఉన్నత పాఠశాల హిందీ పండిట్ టీచర్ శ్రీమతి పద్మావతి మేడం అలాగే జలదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నటువంటి శ్రీమతి రేణుక మేడం పాల్గొనడం జరిగినది.



# మైలవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా వసంత ఉండటం నియోజకవర్గ ప్రజలకు ఒక వరం..!!

జనం.. మనం.. మనం.. జనం ఎమ్మెల్యే వసంత సిద్ధాంతం..!!
మనసున్న నాయకుడు ఎమ్మెల్యే వసంత..!!
మాట ఇస్తే పట్టువదలని విక్రమార్కుడు..!!
మైలవరంలో బీసీ కాలనీ యాదవుల బజార్లో ఎన్నో నాళ్ళ నుంచి వున్నా కమ్యూనిటీ హాల్ నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వసంత..!!
మైలవరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు పటాపంచల నరసింహారావు...!!



**జి.కొండూరు:(జనవరి 23,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు పటాపంచల నరసింహారావు శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ... మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా వసంత ఉండడం నియో జవర్గ ప్రజలకు ఒక వరం అన్నారు. జనం...మనం అనే సిద్ధాంతంతో ఎమ్మెల్యే వసంత నియోజకవర్గం ప్రజల గుం డెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. మంచి మనసున్న నాయకుడు ఎమ్మెల్యే వసంత అన్నారు. ఎమ్మెల్యే వసంత మాట ఇచ్చారా... పట్టు వదలని విక్రమార్కుడిలా.... నియోజవర్గంలో అభివృద్ధి... సంక్షేమం కు ఆయనకు ఆయనే సాటి అన్నారు. మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎంతోమంది నాయకులు వచ్చారు...వెళ్లిపోయారని, ఎమ్మెల్యే వసంత మా త్రం నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ... ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే వసంత అని పటాపంచల నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మైల వరం లో బీసీ కాలనీ యాదవుల బజార్లో ఎన్నో నాళ్ళ నుంచి అపరి ష్కృతం గా ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్ ని అడిగిన వెంటనే సాంక్షన్ చేయించి నిధులు కేటాయించడం చాలా శుభ పరిణా మం అని,ఇంకా గొప్ప విషయం ఏంటంటే... దానికి కాం ట్రాక్టర్ ఎవరు రాకపోతే, ఆ కాంట్రాక్టర్ ని కూడా మాట్లాడి ఒప్పించి మీకెందుకు నేను ఉన్నాను..!!మీరు భూమి పూజ ముహూర్తం పెట్టించుకోండి నేను వస్తాను అని భరోసా ఇచ్చి అక్కడ శుభం జరగటానికి నాందీగా నిలిచినటువంటి మన సున్న నాయకుడు ఎమ్మెల్యే వసంత అన్నారు.అలాగే జి.కొం డూరులో ఉన్నటువంటి స్మశాన వాటికకు ఆయన వాగు మీద వంతెన కట్టిస్తానని మాటిచ్చారని,ఇది ఎన్నో సంవత్సరాలుగా ఉన్నటువంటి కొండూరు ప్రజల కలల పంట అన్నారు.అలాగే జి.కొండూరు నుండి కొత్తూరు వెళ్లటానికి ఉన్నటువంటి తారు రోడ్డు శిథిలావస్థలో ఉందని,దానికి మన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నిధులు కేటాయించటం చాలా సంతోష తగ్గ విషయం అన్నారు.ఇలాంటి మొండి పనులు చేయటలో ఆయ నకు ఆయనే సాటి అని,ఆయనకు మనం రుణపడి ఉన్నాం అన్నారు. ఈ సందర్భంగా నే బీసీ సోదరులు అందరి తరఫున మరియు యాదవుల తరఫున ఎమ్మెల్యే వసంత కు ధన్యవా దాలు తెలుపుకుంటున్నానని, బీసీ సెల్ అధ్యక్షులు పటాపంచల నరసింహారావు తెలిపారు.

# నారా లోకేష్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్



ఎమ్మిగనూరు ఎమ్మెల్యే నివాసంలోయువ నాయకులు, యువగళం రథసారథి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలను ఎమ్మిగనూరు శాసనసభ్యులు బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షుల భాస్కర్ల చంద్రశేఖర్ ముందుగా నియోజకవర్గ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.అనంతరం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం (+౦ఙ)లో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.అలాగే, అనాథ పిల్లలు మరియు పేద ప్రజల కోసం భోజన ఏర్పాట్లు చేశారు, మరియు నందవరం మండల కేంద్రంలో పేదలకు, వృద్ధులకు ఉచితంగా చీరలు, దుప్పట్లు, వికలాంగులకు బట్టలు పంపిణీ చేసి లోకేష్ గారి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ యువత ఆశల ప్రతీకగా, స్పష్టమైన దూరదృష్టితో, సాంకేతికతను ప్రజాసేవకు అనుసంధానిస్తూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని ప్రశంసించారు. విద్య, ఉపాధి, ఐటీ రంగాల్లో తీసుకుంటున్న సంస్కరణలు భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ నాయకులు, ఏఎంసీ చైర్మన్, మూడు మండలాల ఒ టౌన్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్,పీఏసీఎస్ సభ్యులు,కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ సభ్యులు,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు,గ్రామ ఒ వార్డు నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కడపలో 'పీఎం స్వనిధి' మెగా చెక్ పంపిణీ!

వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి 'పీఎం స్వనిధి' ఒక వరం: ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి



**జనవరి 23 డాక్టర్ ప్రతాప్ (ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగరంలోని వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదిగి, స్వయం సమృద్ధి సాధించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి పేర్కొన్నారు. కడప నగరంలోని గాంధీనగర్ స్కూల్ రోడ్డులో గల మెప్మా కార్యాలయంలో నిర్వహించిన ప్రధాన మంత్రి వీధి విక్రేతల ఆత్మనిర్భర్ నిధి 2.0 కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కడప కార్పొరేషన్ పరిధిలోని 8109 మంది వీధి విక్రయదారులకు రూ. 20.30 కోట్ల భారీ మెగా చెక్కును అందజేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. చిరు వ్యాపారులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఇబ్బందులు పడకుండా, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ రుణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోవాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాకేష్, పాలకొండయ్య స్వామి టెంపుల్ చైర్మన్ రెడ్డయ్య యాదవ్, నాయకులు సుధాకర్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**జనవరి 23 డాక్టర్ ప్రతాప్ (ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా స్థానిక కొర్రపాడురోడ్డు నందు జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి రక్తదాన శిబిరన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం నిరంతర కృషి చేస్తున్న నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు అని, యువగళం పాదయాత్రతో రాష్ట్ర చరిత్రను తిరగిరాశారని, రాబోయే కాలానికి లోకేష్ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి అవసరమని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య,మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, రాజుపాలెం మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి,టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,టిడిపి ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు పేట చంద్ర శేఖర్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జబీబుల్లా,బీయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,టిడిపి రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి,నాయకులు ఐవి సుధాకర్ రెడ్డి,తొగ్గల సుబ్బారెడ్డి,ఘంటశాల వెంకటేశ్వర్లు,మున్సిపల్ కౌన్సిలర్లు,గ్రామ సర్పంచ్లు,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ ఓటరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

– మండల అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పొందూరు మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఓటు హక్కు విలువను తెలియజేసేందుకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు ద్వారా మంచి నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం లభిస్తుందని ,యువత ఓటింగ్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో ఓటు ప్రతిజ్ఞ చేయించి ,ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ , కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు ,మండల రెవెన్యూ పరిశీలకులు ,బూత్ స్థాయి అధికారులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రైట్ మైండ్ స్కూల్లో ఘనంగా అక్షరాభ్యాసం



**బ్రహ్మంగారిమఠం– ప్రజా జ్యోతి జనవరి 23 :** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని బ్రైట్ మైండ్ స్కూల్ లో వసంత పంచమి వేడుకలు కరస్పాండెంట్ జి .శిల్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు హెడ్మాస్టర్ ఆదినారాయణ తెలిపారు. శు క్రవారం ఉదయం వసంత పంచమి వేడుకల్లో భాగంగా సరస్వతి పూజ, లక్ష్మీ పూజ నిర్వహించారు. మూడు సంవత్సరాల లోపు పిల్లలు కు అక్షరాభ్యాసం నిర్వహించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు విద్యాసామాగ్రిని సరస్వతి అమ్మవారి చిత్రపటం వద్ద ఉంచి పూజ నిర్వహించారు. సరస్వతి దేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా పిల్లలందరికీ ఉండాలని చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కరస్పాండెంట్ శిల్ప మరియు అధ్యాపక బృందం కోరుకున్నారు.

# ట్రాప్ కెమెరాలు కంటబడిన పెద్దపులి



**బుట్టాయగూడెం జనవరి23(ప్రజాజ్యోతి):–** గత మూడు రోజులుగా బుట్టాయగూడెం ఏజెన్సీ ప్రాంతవాసులను భయ పెడుతున్న పెద్దపులి గురువారం రాత్రి అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలకు చిక్కింది.బుధవారం పందిరిమామిడిగూడెం పరిసర ప్రాంతాల్లో సంచరించి గురువారం అంతర్వేదిగూడెం,నాగులగూడెం గ్రామాల లోని కొవ్వాసి దూలయ్య,మల్లం కాంతమ్మ లకు చెందిన మూడు ఆవులపై దాడి చేసిన విషయం పాఠకులకు విధితమే! గురువారం సాయంత్రం కూడా నాగులగూడెంలోని ఒక ఆవు పై దాడి చేసి వధించింది.తర్వాత గురువారం రాత్రి అంతకుముందు చంపిన మూడు ఆవుల్లోని ఒక ఆవు దగ్గరకు వచ్చి దానిని తినడం అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో చిక్కింది.శుక్రవారం ఉదయం అటవీ శాఖ అధికారులు కెమెరాలలోని కనపడిన పులి జాడలను బట్టి చూడగా బెడదనూరు, అంకన్నగూడెం బీట్ ఫారెస్ట్ ఏరియాలో సంచరిస్తున్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు.మరి ఈ పులి భయం ఏజెన్సీ వాసులను ఎప్పుడు వీడుతుందా అని ఎదురు చూస్తున్నారు

# బ్రహ్మంగారిమఠంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జనవరి 23 :** మండల కేంద్రంలో శుక్రవారం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బ్రహ్మంగారిమఠం మండల తెదేపా అధ్యక్షుడు చెన్ను పల్లె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ముడుమాల సర్పంచ్ వేమిరెడ్డి మునిరెడ్డి,నాయకులు పూజా శివ యాదవ్,జయ రామ నాయుడు తిప్పన ధర్మానాయుడు బద్రి శివ సన్నపురి శ్రీనివాసులు మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణతంత్ర జిల్లా పరేడ్ కు పాలకొల్లు విద్యార్థుల ఎంపిక

### పాలకొల్లు బి.ఆర్. ఎం.వి హై స్కూల్ కు దక్షిన ఘనత

### మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందన



**పోడూరు, ( ప్రజాజ్యోతి), జనవరి 23 :** పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పరేడ్ కు నలుగురు బి.ఆర్.ఎం.వి. మున్సిపల్ హైస్కూల్, పాలకొల్లు, విద్యారులు ఎంపికయ్యారు. సదరు విషయాన్ని ప్రధానోపాధ్యాయిని యస్. ఝాన్సీ లక్ష్మీబాయి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు కాకి గంగ భవాని (8వ తరగతి) బి సెక్షన్, వాస జోగులాంబ ముకుందప్రియ (8వ తరగతి) బి సెక్షన్, గుబ్బల సాత్విక్ (8వ తరగతి)ఏ సెక్షన్, కంది కొట్టు హర్షవర్ధన్ (8వ తరగతి) ఏ సెక్షన్ స్కౌట్స్ మరియు వైడ్స్ అంశాలలో శిక్షణ ఇచ్చిన టీచర్స్ యం.వి.యస్.ఆర్.సి.హెచ్. శ్రీనివాసరావు, ఈ. రహదేవ లకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. మండల విద్యాశాఖాధికారులు జి. వీరస్వామి, గంగాధర శర్మలు ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ వీరనారాయణ రెడ్డి

### విద్యార్థులు గైర్హాజరు పై హెడ్మాస్టర్ తో చర్చ




**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి జనవరి 23 :** మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ గోవిందమాంబ బాలికల పాఠశాలను శుక్రవారం బి.మఠం ఎంపీపీ చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల గైర్హాజరు పై హెడ్ మాస్టర్ తో చర్చించడం జరిగింది.పాఠశాల ప్రారంభం అయ్యి వారం గడచినా కూడా విద్యార్థినులు హాజరు కాకపోవడంపై ఆయన ప్రధానోపాధ్యాయురాలిని మందలించడం జరిగింది.తక్షణమే విద్యార్థిని వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వెంటనే వారి పిల్లలను పాఠశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన హెడ్మాస్టర్ కు సూచించారు. మల్లె పల్లె సచివాలయం లో అధికారులు సక్రమంగా విధులకు హాజరు కావడం లేదు ప్రజలు తెలపడంతో శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉదయం 11 గంటలైనా కూడా ముగ్గురు అధికారులు విధులు హాజరు కాలేదు అధికారుల పనితీరుపై ఎంపిపి మండిపడ్డారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో మండల ఎంఈఓలు 1,2 పుల్లయ్య,వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ బ్రహ్మయ్య,శీలం నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బి. మఠంలో ఘనంగా 16వ జాతీయ ఓటర్స్ దినోత్సవం



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జనవరి 23 :** 16వ జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మంగారి మఠం లోని గోవిందమాంబ బాలికల హైస్కూల్ నందు(బూత్ నెంబర్ -240)బి.ఎల్.ఓ.రవికుమార్ సీనియర్ సిటిజన్ కు,కార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన ఎంపీపీ వీరనారాయణరెడ్డి ని సన్మానించడం జరిగింది.అనంతరం బూత్ లెవెల్ అధికారి,సీనియర్ సిటిజన్ లతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ లు 1-2 పుల్లయ్య,వెంకటేశ్వర్లు,వార్డ్ మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య,తిప్పన పండిట్ వీర మోహన్,తిప్పన చిన్న పోలయ్య,శీలం నరసింహ,బోలా శ్రీను,వజ్రాల రమణ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం ఉన్నత పాఠశాల పునర్నిర్మాణం కోసం గ్రామ పెద్దలతో సమీక్ష నిర్వహించిన గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు జనవరి 23 (ప్రజా జ్యోతి):** తిమ్మాపురం గ్రామం ఉన్నత పాఠశాల పునర్ నిర్మిస్తే చుట్టుపక్కల గ్రామాలకు కూడా పిల్లల చదువుకు మంచి చేపడుతుందని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని కోరగా గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా తిమ్మాపురం గ్రామం మరియు నల్ల దాసరి పల్లి గ్రామానికి అన్ని సౌకర్యాలకు అనుకూ లంగా రోడ్డుకు పక్కనే సుమారు నాలుగు ఎకరాలలో అహలదకరమైన వాతావరణం లో ఈ ఉన్నత పాఠశాల ఉంది. రెండు రోజుల క్రితమే ఎమ్మెల్యే రాష్ట్రంలో అందరి కంటే ముందుగా విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహిం చి పిల్లల భవిష్యత్తుకు పునాది విద్య అని విద్య వల్ల భావితరా లు బాగుంటాయని సూచించి, పాఠశాల అభివృద్ధి పనులను గుర్తించండి అని తెలిపారు. అందులో భాగంగానే శుక్రవా రం ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి పుట్టినరోజు ఒక పాఠశాల పునర్నిర్మాణం చేయాలనుకోవడం ఒక మంచి మంచి పరిణామం.గుంతకల్లు మండలం ఎన్ తిమ్మాపురం గ్రామంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో లక్షల రూపాయలు ప్రజాధనం వృధా అయ్యి ఉన్నత పాఠశాల నిర్మాణం సగంలో నిలిచిపోయింది. ఈ పాఠశాల పూర్తి అవ్వడానికి సుమారు 12 లక్షల రూపాయలు అవసరమవుతాయి. ప్రభుత్వం ద్వారా సహాయం అందే వరకు వేచి చూడకుండా పిల్లల భవిష్యత్తు దృశ్య సిఎస?ర్ ఫండ్స్ మరియు దాతల సహకారంతో వచ్చే విద్యా సంవత్సరం 2026-27 వరకు పూర్తిగా నిర్మించి అన్ని సౌకర్యాలతో ప్రారంభిస్తామని, అదేవిధంగా గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు తమ వంతు సహాయంగా మన పిల్లల భవిష్యత్తు కోసం సహకారం అందించాలని తెలిపారు. ఏది ఏమైనా 2026 27 విద్యా సంవత్సరానికి ఈ ఉన్నత పాఠశాలను పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ని ఏర్పాటు చేసిన. రితేష్ రెడ్డి



**గోపవరం జనవరి 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** నవ్యాంధ్ర అభివృద్ధి ప్రదాత, మంత్రి వర్యులునారా లోకేష్జన్మదినం సందర్భంగా బ ద్వేల్ నియోజక వర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ రితేష్ రెడ్డి పార్టీ కార్యాల యం వద్ద భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లోకేశన్న ఆశయాలకు అనుగుణంగా, ఆపదలో ఉన్న వారికి సాయపడాలనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి రితేష్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. సాటి మనిషికి ప్రాణదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కార్యకర్తలను, అభిమానులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. లోకేశన్న నాయక త్వంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజా క్షేత్రంలో ముందుకు సాగుతామని రితేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కుందుర్పిలో వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు.

### పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య.

### సాంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం పలికిన మండల వైసీపీ నాయకులు.



**కళ్యాణదుర్గం : జనవరి 23,(ప్రజా జ్యోతి), డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కుందుర్పి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈ వేడుకల్లో భాగంగా మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య స్వామి వారిని దర్శించుకున్నారు.బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు కుందుర్పి చేరుకున్న తలారి రంగయ్యకు స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన ఆలయానికి చేరుకోగా,ఆలయ అర్చకులు ఆయనకు సంప్రదాయ బద్ధంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు.స్వామివారిని దర్శించుకున్న అనంతరం,అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో తీర్థప్రసాదాలను అందజేసి.వేద మంత్రోచ్ఛారణల మధ్య రంగయ్యకు స్వామివారి ఆశీర్వచనాలు అందించారు.లోకకల్యాణం కోసం,నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం తాను స్వామివారిని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త మాజీ ఎంపీ రంగయ్యతో పాటు వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు ఎంపీపీ కమల నాగరాజు,మండల కన్వీనర్ హనుమంత రాయుడు,సర్పంచ్ మారుతీశ్వరీ రామూర్తి,సత్యనారాయణ శాస్త్రి, అల్లాపురం వన్నూర్ రెడ్డి,టైలర్ శ్రీను, కేంచంపల్లి సర్పంచ్ గంగాధర్ మరియు వీరితో పాటు స్థానిక వైసీపీ పార్టీ నాయకులు,భక్తులు మరియు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్షర రూపం.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గం

### శ్రీ ఆదిత్య పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

### పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి విద్యే: ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి



**ఎటపాక ,జనవరి 23,ప్రజాజ్యోతి:** తల్లిదండ్రులు తమ పిల్లలకు అందించాల్సిన అత్యంత విలువైన ఆస్తి చదువేనని, సరస్వతీ దేవి కటాక్షంతోనే విద్యార్థుల భవిత ఉజ్వలంగా మారుతుందని శ్రీ ఆదిత్య పాఠశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.ఎటపాక మండల పరిధిలోని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్‌లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను పురస్కరించుకుని చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ..అజ్ఞానమనే చీకటిని పారద్రోలి, విద్య అనే వెలుగులో పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.చదువుపై ఏకాగ్రత పెంచడం ద్వారానే క్రమశిక్షణతో కూడిన భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆమె వివరించారు.వసంత పంచమి పర్వదినం నుంచి ఈ నెల 23వ తేదీ నుండి 29వ తేదీ వరకు పాఠశాలల్లో చేరికలకు (అడ్మిషన్లకు) ఎంతో శుభప్రదమైన రోజులుగా ఆమె అభివర్ణించారు.తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించి అక్షర రూపం ఇప్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కడియాల వెంకట్,ఇంచార్జీ మల్లికతో పాటు ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యాలు భక్తి భావాన్ని నింపాయి.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 23 :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి 129వ జయంతి పురస్కరించుకొని చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల హెడ్మాస్టర్ మేడా ప్రసాద్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల చేత సుభాష్ చంద్రబోస్ కి జై భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలు చేయించారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడినటువంటి ముఖ్య నాయకుడని, ఆజాద్ హిందూ ఫౌజ్ నేత జైహింద్ స్ఫూర్తి దాత సుభాష్ చంద్రబోస్ అని, స్వతంత్ర భారతం మన స్వప్నంగా బలంగా నమ్మి ప్రతి భారతీయుడు ఒక సైనికుడిగా మారి దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించాలని నాకు మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రాన్ని అందిస్తానని పిలుపునిచ్చి ఆ దిశగా భారత సైన్యాన్ని తయారు చేసుకొని బ్రిటిష్ వారిని వణుకు పుట్టించి మన దేశం నుండి బ్రిటిష్ వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చి బ్రిటిష్ వారిని గడగడలాడించి స్వాతంత్ర పోరాటంలో ఒక కీలక ఘట్టంగా మారి మన స్వేచ్ఛను మనమే తీసుకోవాలని దేశభక్తి రగిలించి పరాక్రమ ధైర్యం సంకల్పం దేశభక్తి నిలువెత్తు రూపం సుభాష్ చంద్రబోస్ వారి జీవిత చరిత్ర నేటి విద్యార్థులకు ఆదర్శం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హుసేని, మహాలక్ష్మి, కైరుని సాబేగం, బిందు, షబానా, విజయలక్ష్మి, భాగ్యశ్రీ, విజయ మాధవి, శ్రావణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 జన్మదినం



**గుంతకల్లు జనవరి 23 (ప్రజా జ్యోతి):** అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మహానాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏబీవీపీ అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్ మాట్లాడు తూ దేశ స్వాతంత్ర్య సాధనలో నేతాజీ చేసిన సేవలు అమూ ల్యమైనవని, యువత ఆయన దేశభక్తి, త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.నేటి యువత లో జాతీయ భావజాలాన్ని పెంపొందించడమే ఏబీవీపీ లక్ష్యమని, నేతాజీ చూపిన మార్గంలో నడుచుకుంటూ దేశ నిర్మాణంలో భాగ స్వాములు కావాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సురేష్, బాబు, పవన్, విద్యార్థ పాల్గొనడం జరిగింది.

# మండల ఎంఈఓ గా వెంకటస్వామి రెడ్డి బాధ్యత లు



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 23 :** రుద్రవరం మండల ఇన్చార్జి ఎంఈఓ గా శుక్రవారం వెంకటస్వామి రెడ్డి బాధ్యతలను చేపట్టారు. గతంలో రుద్రవరం ఎంఈఓ గా వీర రాఘవయ్య విధులను నిర్వహించేవారు. ఈయన స్థానంలో సంబంధింత ఉన్నతాధికారులు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయుడు గా విధులు నిర్వహిస్తున్న వెంకటస్వామి రెడ్డిని ఉన్నతాధికారులు నియమించడంతో ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం శాలువలు వేసి పూలమాలతో అభినందనలు తెలిపారు.

# కమిషనర్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ వారిచేత అమరావతిలో విశేష ప్రతిభ ప్రోత్సాహక గుర్తింపు పత్రం తీసుకున్న రాజమణి



**తుగ్గలి జనవరి 23 (ప్రజా జ్యోతి) :** మండలం పరిధిలోనే మీటే తాండ పంచాయతీ డెవలప్మెంట్ అధికారిని రాజమణి ను రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీ డెవలప్మెంట్ అధికారులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించారు. దీంతో ఆమె రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జనవరి 26వ తేదీన కమిషనర్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ వారిచేత అమరావతిలో విశేష ప్రతిభ ప్రోత్సాహక గుర్తింపు పత్రం తీసుకోనున్నారు. ఈమె గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయడంతో ఆమెకు రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా గుర్తించారు. దీంతో ఆమెను ఎంపీడీవో కే.విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో లు శ్రీహరి, మారుతీ ప్రసాద్, కార్యాలయ ఏఓ మాలతి మరియు సిబ్బంది, మండలంలోని పంచాయితీ డెవలప్మెంట్ అధికారులు విజయకుమారి, గోపాల్, నారాయణస్వామి, రాజు నాయక్, కార్తీక్, రామకృష్ణ, శివ, నాగేంద్ర నాయక్, గీత, పద్మ తదితరులు అభినందించారు.

# చెంచుల మధ్య లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

హాజరైన ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప

గిరిజన మండలి సలహా సభ్యులు వెంకటపతి



**తుగ్గలి జనవరి 23 (ప్రజా జ్యోతి) :** వెలుగోడు మండల కేంద్రంలో చెంచుగూడెం నందు చెంచు జనాల మధ్య రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జన్మదిన వేడుకలకు సంబంధించి దాదాపు 500 పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప గిరిజన సలహ మండలి సభ్యులు వెంకటపతి మాట్లాడుతూ నారా లోకేష్ బాబు ఈ రాష్ట్రంలోని యువతకు ఆదర్శమని ముఖ్యంగా గిరిజనులకు సంక్షేమ పథకాలను చేరువయ్యే విధంగా కృషి చేస్తున్నారని గిరిజనుల పట్ల విశ్వాసం గా ఉన్నారని గిరిజన గ్రామాల అభివృద్ధి లోకేష్ బాబు తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, టిడిపి రాష్ట్ర నాయకులు గుండాల నాయక్, టీఎస్ ఎఫ్ నాయకులు వెంకటేష్ అంజి నాయక్ లోకు నాయక్ ఎరుకుల సంఘం నాయకులు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

# పెండేకల్ లో కాసిం స్వామి దర్గా లో ప్రార్థనలు చేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి జనవరి 23 (ప్రజా జ్యోతి) :** మండలం పరిధి లోని పెండేకల్ గ్రామంలోని కాసిం స్వామి ఉరుసు సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదే వమ్మ శుక్రవారం రాత్రి కా సిం స్వామి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సంద ర్భంగా స్థానిక వైసీపీ నాయ కులు భాస్కర్ రెడ్డి, బసిరెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు ఆమెకు స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఖాసీం స్వామి ఆశీస్సులు కావాలని ప్రార్థన చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస?ర్సిపి నాయకులు రాంపల్లి నాగభూషణ్ రెడ్డి, రామకొండ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సొంత భూముల రైతులకే తెలియకుండా వారి భూములను రిజిస్ట్రేషన్ చేసుకున్న వైనం ఇది

కలెక్టర్ గారు విచారణ జరపాలంటున్న రైతులు



**అనంతసాగరం జనవరి 23,ప్రజా జ్యోతి :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం ఆమనిచిరివెళ్ల గ్రామంలో 25 మందికి చెందిన 11 ఎకరాల వ్యవసాయ భూమి రైతులకు తెలియకుండానే సమీప గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని సంబంధిత పొలల రైతులు ఆవేదన చెందుతున్నారు.వారు తెలిపిన వివరాల ప్రకారము అనంతసాగరం మండలం ఆమనిచిరివెళ్ల గ్రామంలో తమ తాత ముత్తాతల కాలం నుండి వ్యవసాయం చేసుకుంటున్నా తమ సొంత భూమిని సర్వే నెంబర్లు 19,20,21,22,24,26 సర్వే నెంబర్లలో 25 మందికి చెందిన 11 ఎకరాల సాగు భూమిని తమ పక్క గ్రామానికి చెందిన ఓ వ్యక్తి భూముల రైతులకు తెలియకుండానే ఇతర రాష్ట్రాల్లో ఉండే వ్యక్తుల చేత రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అనంతరం ఇటీవల తమ గ్రామంలోకి వచ్చి ఈ పొలాలు తాను రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని వీటిని ఖాళీ చేసి పొమ్మని దౌర్జన్యం చేయడంతో తాము ఆందోళన చెంది నివ్వెర పోయామని భూమి సంబంధించిన టెన్ వన్ అడంగల్ పట్టాదారు పుస్తకాలు తమ పేరిటే తమ దగ్గరే ఉన్నాయని తమకు తెలియకుండా తాము గాని, తమ వారసుల గాని రిజిస్ట్రేషన్ చేయకుండా తమ భూములు ఇతరులు ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదనతో వాపోతున్నారు.గతంలో ఇక్కడ పనిచేసిన ఓ ఇన్చార్జి ఎమ్మార్వో, వీఆర్వో, సర్వేయర్ లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొని రివ్వునూరు రికార్డులను తారుమారు చేసి తమ పొలాలను వారికి రిజిస్ట్రేషన్ చేసినట్టు తెలిసిందని రాజకీయంగా ఆర్థికంగా తమపై దౌర్జన్యానికి పాల్పడుతూ తమ పొలాలను సొంతం చేసుకునేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ రిజిస్ట్రేషన్లపై విచారణ జరిపి వాటిని రద్దు పరచి తమకు న్యాయం చేయాలని పొలాల రైతులు, గ్రామస్తులు ఆవేదనతో కోరుతున్నారు.

# పేదరిక రహిత బాపట్ల లక్ష్యంగా అధికారుల సమన్వయంతో పని చేయాలి

-- ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

**బాపట్ల జనవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పేదరిక రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, ప్యానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్?లో ఆయన అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ--పర్యవేక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పాల్గొని వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం ద్వారా లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపీ తెలిపారు. సూర్యలంక బీచ్?ను రూ.97 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, జిల్లాలోని 12 బీచ్?ల అభివృద్ధికి రూ.1,000 కోట్లతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి ఎకో టూరిజంకు పంపినట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి నిజాంపట్నం ఓడరేవుకు నాలుగు గంట ల్లో చేరేలా జాతీయ రహదారి నిర్మాణం 98 శాతం పూర్తయిందని, గుంటూరు నారాకోడూరు నుంచి నిజాంపట్నం వరకు గ్రీన్ ఫీల్డ్ ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం కొనసాగు తోందన్నారు. జిల్లాలో రూ.6,000 కోట్లతో జాతీయ రహదారులు, రూ.8,000 కోట్లతో రైల్వే పనులు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. రేపల్లె--తెనాలి రైల్వే లైన్ పనులు కొనసా గుతున్నాయని, విజయవాడ--గూడూరు నాల్గో రైల్వే లైన్?కు డీపీఆర్ సిద్ధమైందన్నారు. జిల్లా లో ఎస్సీ, ఎస్టీల జనాభా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పేదరిక నిర్మూలనకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నరేగా, డ్వామా, పంచాయతీ రాజ్ శాఖల పనుల్లో తీవ్ర జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపులపై స్పష్టమైన వివరాలు లేకుండా సమా వేశాలకు రావడం సరికాదన్నారు. ఉపాధి హామీ పథకం కింద కోట్ల రూపాయల నిధులు మంజూరైనా క్షేత్రస్థాయిలో ఫలితా లు కనిపించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.జల జీవన్ మిషన్, స్వచ్ఛభారత్, అమృత్--2 పనుల పురోగతిపై ప్రశ్ని స్తూ లక్ష్యాలను చేరుకోలేకపోతే అభివృద్ధి ఎలా సాధ్య మవుతుందన్నారు. విద్యాశాఖ, మహిళా--శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పని చేసి డ్రాప్?అవుట్?లను తగ్గిం చాలని సూచించారు. ఐటీఐ కళాశాలలు, కంప్యూటర్ ల్యాబ్లు ఏర్పాటు చేసి యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించాలని తెలి పారు. డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్, జవహర్ నవోదయ పాఠ శాల మంజూరుకు కేంద్రం సానుకూలంగా స్పందిం చిందన్నారు.అక్రమ ఇసుక తవ్వకాలను పూర్తిగా అరికట్టాలని కోరుతూ, గత మూడేళ్లలో విధించిన జరిమానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, ఎంఎస?ంఈ పార్కులు, పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డీఆర్?ఓ జి. గంగాధర్ గౌడ్, ప్రకాశం జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, గుంటూరు డిప్యూటీ సీఈఓ కృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# పూర్వ విద్యార్థుల "అపూర్వ" సమ్మేళనం



**రుద్రవరం జనవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 1980-81 వ సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 45 సంవత్సరాల తర్వాత శుక్రవారం కలుసుకున్నారు. పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా అప్పటి వారి బాల్య స్మృతులను ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారు చదివిన స్కూల్లో తిరిగి కలుసుకోవడం చాలా ఆనందంగా భావించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా సైన్స్ మాస్టర్ సౌరి రెడ్డి మరియు తెలుగు మాస్టారు గంగిరెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సలాఉద్దీన్ విచ్చేసినారు. వారిని శాలువాతో సత్కరించి మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలావుద్దీన్ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు భోజనాలు చేసేందుకు రేకుల షెడ్ తో వసతి కల్పించాలని కోరారు. తమ వంతు సహాయం అందచేస్తామని పూర్వ విద్యార్థులు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శెట్టి విజయ కుమార్, చంద్ర శేఖర్ రెడ్డి, గుండా నరసింహులు, పామన్న, రమణ, బాల పుల్లయ్య, పుల్లయ్య స్వామి వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు..

# ఆలమూరు గ్రామంలో ఘనంగా పార్వేట ఉత్సవాలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 23 :** రుద్రవరం మండలంలోని ఆలమూరు గ్రామంలో ఘనంగా పార్వేటఉత్సవాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం అహో బిలం లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాల లో భాగంగా రెండవ రోజు ఆలమూరులోని తెలుపులపై కొలువైన లక్ష్మీ నరసింహ స్వామికి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేం ద్రారెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ కమి టీ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం వైసిపి నాయకులు పాణ్యం చంద్ర, పాణ్యం నాగేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయరాముడు, దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షులు శూలం ప్రభాకర్, పలువురు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


# ఘనంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కార్యక్రమం.



**ముత్తుకూరు, జనవరి 23( ప్రజా జ్యోతి) :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి మండల పార్టీ కార్యాల యంలో సర్వేపల్లి నియోజకవర్గ మత్స్యకార కమిటీ విభాగం టిడిపి అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగినాయి. మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున్ యాదవ్ కేక్ కటింగ్ చేసినారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి తోపాటు కార్యకర్తలు అనుబంధ సంఘాలు హాజరు కావడం జరిగింది. రాష్ట్రమంత్రికి ఈ వేదిక ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షురాలిగా నడుకుదుటి రజిని

- నియామక పత్రం అందించిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు
- శుభాకాంక్షలు తెలిపిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు
- గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా
- సర్పంచుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా
- ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ సతీమణి ,బంటుపల్లి గ్రామ సర్పంచ్ నడుకుదుటి రజిని



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:** రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షురాలిగా ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు సతీమణి ,బంటుపల్లి గ్రామ సర్పంచ్ నడుకుదుటి రజిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు ( ఎన్.ఈ.ఆర్ ) ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ , ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి , ఆనెపు రామకృష్ణ , రాష్ట్ర సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు వానపల్లి ముత్యాల నాయుడు , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు శుభాకంక్షలు తెలియజేశారు. అనంతరం రజిని మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఈ పదవిని కేటాయించిన రాష్ట్ర సర్పంచుల సంఘం నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ,సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులు ,సిబ్బంది సమస్యలు ,అభివృద్ధి పనుల్లో ఎదురవుతున్న అడ్డంకులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఈ.ఆర్ ,రజిని దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోముప్పిడి సురేష్ , పైడి భీమవరం సర్పంచ్ ప్రతినిధి రౌతు శ్రీను , మధుపాం సర్పంచ్ బాగాది అప్పలనాయుడు , ఎక్స్ ఎంపీపీ దెయ్యం ఆనందరావు , బాలి శ్రీనివాస రావు , వి ఎన్ పురం సర్పంచ్ రామారావు , ఎంపిటిసి వంశీ , ఎక్స్ సర్పంచ్ జగన్నాథం , బంటుపల్లి ఎక్స్ సర్పంచ్ సురేష్ , కనకా రావు , ప్రభాకర్ , తదితరులు పాల్గొన్నారు.

# అద్వైత్ ప్రీ స్కూల్ ను ప్రారంభోత్సవం చేసిన టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి.



**గోపవరం జనవరి 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేలు పట్టణంలో వినూత్న ఆలోచనలతో యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ప్రాతిక పదిన ఎన్జీవో కాలనీ కోర్టు వీధిలో ఏర్పాటు చేయబడ్డటువంటి అద్వైత్ ప్రీ స్కూల్ ను బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి బద్వేలు అర్బన్ పట్టణ సిఐ లింగప్ప, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశ్వరి చేతుల మీదుగా ప్రారంభించారు.బద్వేల్ పట్టణంలో మునిపెన్నడూ లేనివిధంగా ప్రప్రథమంగా అద్భుతమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ తో ఏర్పాటు చేసినటువంటి ఈ ప్రీస్కూల్ ద్వారా పిల్లలకి ఘనమైన విజయాలు అందించాలంటూ, పిల్లలకు మంచి ఫౌండేషన్ ఏర్పాటు చేయాలంటూ అద్వైత్ ప్రీస్కూల్ నిర్వహణకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి మరియు పలువురు నాయకులు స్కూల్ యాజమాన్యం తో పాటు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,